RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ
VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 181 గురువారం, నవంబర్ 06 2025, పేజీలు - 8 వెల : 3/-




# బీజేపీలో బీఆర్ఎస్ విలీనం

## - సీఎం రేవంత్‌రెడ్డి షాకింగ్ కామెంట్స్




హైదరాబాద్, నవంబరు5: బీఆర్ఎస్‌బీజేపీ లపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీని బీజేపీకి మాజీ సీఎం కేసీఆర్ తాకట్టు పెట్టారని షాకింగ్ కామెంట్స్ చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు ఎనిమిది చోట్ల డిపాజిట్ కూడా రాలేదని విమర్శించారు. ప్రధామంత్రి నరేంద్రమో దీకి మద్దతు ఇస్తున్న కేసీఆర్ తెలంగాణకి అత్యంత ప్రమాదకరమని ఆక్షేపించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కారు గుర్తుకు ఓటేస్తే కమలం గుర్తుకు వేసిన ట్లేనని ఆరోపించారు. జూబ్లీహిల్స్ క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, పాస్టర్స్ సీఎం రేవంత్‌రెడ్డిని (బుధవారం) కలిశారు. ఈ క్రమం లో సీఎంతో క్రైస్తవ సంఘాల ప్రతినిధులు సమావేశం అయ్యా రు.ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, పాస్టర్స్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం కోసం పనిచేస్తామని వారు హామీ ఇచ్చారు. అలాగే, తమ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వారి సమస్యలపై సానుకూలంగా సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. వారి సమస్యలని వెంటనే పరిష్కారిస్తానని మాటిచ్చారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. భారత్ జోడో పాదయాత్ర ద్వారా ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ దేశంలోని మైనార్టీలకు ఒక భరోసా ఇచ్చారని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్‌లో మైనార్టీలను మభ్యపెట్టడానికి కుట్ర జరుగుతోందని ఆరోపిం చారు. జూబ్లీహిల్స్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేసీఆర్ ఒక వైపు ఉన్నారని.. రాహుల్ గాంధీ, తాను మరోవైపు నిలబడ్డామని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి కేసును సీబీఐకి అప్పగించి మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు కేంద్రప్రభుత్వం ఎందుకు స్పందించలేదని ప్రశ్నల వర్షం కురిపించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఈ కార్ రేస్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు తెలంగాణ గవర్నర్ ఇప్పటి వరకు ఎందుకు అనుమతి ఇవ్వలేదని నిలదీశారు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య రాజకీయ ఒప్పందం లేకపోతే ఎందుకు అను మతి ఇవ్వడం లేదు. దేశం కోసం సర్వం త్యాగం చేసిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లని ఈడీ ఆఫీసుకు పిలిచి విచారణ చేశారని సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. అయితే క్రైస్తవ సంఘాల ప్రతినిధులతో జరిగిన భేటీకి మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యేలు లక్ష్మీకాంతరావు, శ్రీ గణేష్, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్, మైనార్టీ విభాగం ఉపాధ్యక్షుడు అనిల్ థామస్, పాల్గొన్నారు.

# భారత సైన్యాన్ని రాజకీయాల్లోకి లాగొద్దు

న్యూ ఢిల్లీ : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ విరుచుకుపడ్డారు. భారత సైన్యాన్ని రాజకీయాల్లోకి లాగొద్దని విమర్శించారు. సైనికులకు ఒకే మతం ఉందని, అదే సైన్య ధర్మమని అన్నారు. దేశం సంక్షోభాన్ని ఎదుర్కొన్నప్పుడల్లా, సైనికులు ధైర్యం, శౌర్యం ప్రదర్శించి భారత్?ను ఉన్నత స్థాయికి తీసుకెళ్లారని తెలిపారు. బిహార్ ఎన్నికల ప్రచారంలో భారత



సైన్యం అగ్రవర్ణాల గుప్పిట్లో ఉందని రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలకు రాజ్ నాథ్ కౌంటర్ ఇచ్చారు.”దేశంలో రిజర్వేషన్ ఉండాలి. బీజేపీ కూడా రిజర్వేషన్లకు మద్దతు ఇస్తుంది. పేదలకు రిజర్వేషన్లు ఇచ్చాం. కానీ మన సైనిక సైనికులకు ఒకే మతం ఉంది. ఆ మతం సైన్య ధర్మం. ఇది తప్ప వేరే మతం లేదు. మన సైన్యాన్ని రాజకీయాల్లోకి లాగకండి. కుల, మత రాజకీయాలు దేశానికి చాలా హాని కలిగించాయి. సమాజంలోని అన్ని వర్గాలను అండగా ఉండాలనేది మా ఆలోచన. కులం, తెగ లేదా మతం ఆధారంగా వివక్ష చూపడం మాకు ఇష్టం లేదు. మన దేశంలోని రుషులు, ప్రజలు కులమతాల గురించి ఎప్పుడూ ఆలోచించలేదు. “అని బిహార్?లోని బంకాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించారు.

# వర్జీనియా గవర్నర్‌గా హైదరాబాదీ గజాలా హష్మీ

## - తొలి ముస్లిం మహిళగా రికార్డు




హైదరాబాద్, నవంబరు5: అమెరికా స్థానిక ఎన్నికల్లో భారత సంతతికి చెందిన పలువురు నేతలు సత్తా చాటారు. అందులో భాగంగా వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్‌గా డెమోక్రాట్ నాయకురాలు గజాలా హష్మీ ఘన విజయం సాధించారు. అమెరికా రాష్ట్రాల్లో ఈ పదవికి ఎన్నికైన తొలి ముస్లిం మహిళగా హష్మీ సరికొత్త రికార్డు సృష్టించారు. ఈమె హైదరా బాద్ మూలాలు ఉన్న మహిళ కావడం మరో విశేషం. హైదరాబాద్‌లో గజాలా హష్మీ నేపథ్యం : గజాలా హష్మీ 1964లో హైదరాబాద్‌లో జన్మించారు. బాల్యంలో పాతబస్తీ ప్రాంతంలోని మలక్‌పేటలో తన అమ్మమ్మ ఇంట్లో కొంతకాలం నివసించారు. ఆమె తాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఫైనాన్స్? డిపార్ట్?మెంట్?లో పని చేశారు. నాలుగేళ్ల వయసులోనే తన తల్లి, సోదరుడితో కలిసి గజాలా హష్మీ అమెరికాలోని జార్జియాకు వెళ్లారు. అనంతరం అక్కడే స్థిరపడ్డారు. అంతర్జాతీయ వ్యవహారాల్లో పీహెచ్‌డీ పూర్తి చేసిన ఆమె తండ్రి ప్రసిద్ధ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్?గా పని చేసేవారు. చదువుల్లో అద్భుత ప్రతిభ కనబరుస్తూ అనేక స్కాలర్‌షిప్పులు, ప్రోత్సాహకాలు అందుకున్న గజాలా, జార్జియా సదరన్ యూనివర్సిటీలో బీఏ ఆనర్స్ కోర్సు చదివారు. వివాహం అనంతరం రిచ్‌మండ్‌కు గజాలా : అట్లాంటాలోని ఎమరి వర్సిటీ నుంచి లిటరేటర్?లో గజాలా హష్మీ పీహెచ్‌డీ చేశారు. అజహర్ అనే వ్యక్తితో వివాహం అనంతరం గజాలా 1991లో రిచ్‌మండ్ ప్రాంతానికి మారారు. 30 ఏళ్ల పాటు హష్మీ అక్కడే రేనాల్డ్స్ కమ్యూనిటీ కళాశాలలో ప్రొఫెసర్‌గా పని చేశారు. 2019లో జరిగిన అమెరికా ఎన్నికల్లో ఆమె తొలిసారిగా గెలుపొందారు. 2024లో ఆమె సెనేట్ విద్య, మెడికల్ కమిటీ ఛైర్‌పర్సన్‌గా డెమోక్రటిక్ పార్టీ తరఫున ఎన్నికయ్యారు. తొలి దక్షిణాసియా మూలాలున్న నాయకుడిగా మమ్‌దాని : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్?కు షాకిస్తూ డెమోక్రటిక్ పార్టీకి చెందిన భారత్-ఉగాండ మూలాలన్న జొహ్రాన్ మమ్‌దాని న్యూ యార్క్ మేయర్ ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేశారు. దీంతో న్యూ యా ర్క్ సిటీ మేయర్‌గా ఎన్నికైన తొలి దక్షిణాసియా మూలాలున్న నాయ౹డిగా మాత్రమే కాకుండా, తొలి ముస్లిం వ్యక్తి కూడా కావడం విశేషం. తర్వాత మేయర్ ఆఫీస్ చిత్రాలను ఆయన సోషల్ మీడియాలో షేర్ చేశారు.

## డైట్‌లో అతిథి అధ్యాపకులకు దరఖాస్తుల ఆహ్వానం



హనుమకొండ,నవంబర్ 5: హనుమకొండలోని ప్రభుత్వ విద్యాశిక్షణా సంస్థ(డైట్)లో ఖాళీగా ఉన్న కళలు-కళావిద్య-1,ఫిలాసఫీ /సోషియాలజీ /సైకాలజీ-1, పెడగోజి ఆఫ్ మ్యాథ మెటిక్స్-1 పోస్టులకు అతిథి అధ్యాపకులుగా(గెస్ట్ ఫ్యాకల్టీ) తాత్కాలిక విధానం ద్వారా భర్తీ చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్న ప్రిన్సిపాల్ ఎండీ అబ్దుల్‌హై తెలిపారు. 65 వయస్సులోపు ఉన్న రిటైర్డ్, నిరుద్యోగ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని, ఆసక్తిగల వారు కాలేజీలో ఇచ్చే అప్లికేషన్ ఫారంను పూర్తిచేసి ఒక ఫొటో, విద్యార్హతలకు సంబంధించిన నిజపత్రాలను జతచేసి ఈనెల 7 నుంచి 13 వరకు సమర్పించాలన్నారు. 14న తుది జాబితా ప్రకటించి మెరిట్ ప్రాతిపదికన 1:5 నిష్పత్తిలో ఈనెల 15న డెమో/ఇంటర్వ్యూ నిర్వహించి ఎంపికైన అభ్యర్థుల జాబితా ప్రకటించబడుతుందన్నారు.

## మా డిమాండ్లను పరిష్కరించే వరకు

# బంద్ కొనసాగిస్తాం



హైదరాబాద్: తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించేవరకు బంద్ కొనసాగిస్తామని తెలంగాణ ప్రైవేట్ ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య అధ్యక్షుడు రమేశ్‌బాబు ప్రభుత్వానికి తేల్చి చెప్పారు. గత నాలుగు రోజుల నుంచి బంద్ కొనసాగిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం తమను చర్చలకు పిలిచిందని చెప్పారు.జేఎన్‌టీయూ, ఉస్మానియా యూనివర్సిటీల పరిధిలో నిర్వహిస్తున్న పరీక్షలను కళాశాలలు బహిష్కరించాయని, టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ కమిషనర్ దేవసేన ఐఏఎస్ ఎంత వేధిస్తున్నా భరిస్తున్నామని తెలంగాణ ప్రైవేట్ ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య పేర్కొంది. ఆమెను వెంటనే విద్యాశాఖ నుంచి బదిలీ చేయాలని ఇప్పటికే ప్రభుత్వాన్ని కోరినట్లు వెల్లడించారు.మా డిమాండ్లను పరిష్కరించే వరకు బంద్ కొనసాగిస్తాం : ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య”ప్రభుత్వం ఐదారు సంవత్సరాల నుంచి ప్రైవేటు కాలేజీలకు బకాయిలను పే చేయకుండా ఇతర అన్నీ సంస్థలకు చెల్లిస్తుంది. ఇవన్నీ చూసిన మేము గత్యంతరం లేక రోడ్డు బాట పట్టాల్సిన పరిస్థితి వచ్చింది. ఈ కారణం చేత రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్నీ కాలేజీలు ఏకమై ఫతి అనే ఫెడరేషన్?ను ఏర్పర్చుకోవడం జరిగింది. ఫీజు రియింబర్స్?మెంట్?లో ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.10 వేల కోట్లలో వెంటనే 50 శాతం వెంటనే చెల్లించాలి”- రమేశ్‌బాబు, తెలంగాణ ప్రైవేట్ ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య అధ్యక్షుడు

## హైదరాబాద్ అభివృద్ధిపై

# చర్చకు రా

## - సీఎం రేవంత్‌కి కేటీఆర్ సవాల్



హైదరాబాద్, నవంబరు5 : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. హైదరాబాద్ అభివృద్ధి పై తనతో చర్చకు రావాలని సవాల్ విసిరారు. అసెంబ్లీ, సచివాలయం, గాంధీ భవన్ ఎక్కడైనా సరే.. రేవంత్‌తో చర్చకు రెడీ అని ఛాలెంజ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిరాశ, నిస్పృహతో ఉన్నారని విమర్శించారు. ఇవాళ(బుధవారం) తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక లో కాంగ్రెస్ ఓటమి ఖాయమని రేవంత్‌కు అర్థమైందని సెటైర్లు గుప్పించారు మాజీ మంత్రి కేటీఆర్. అందుకే తనపై రేవంత్‌రెడ్డి వ్యక్తిగత దూషణలకు దిగారని ధ్వజమెత్తారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటమి తప్పదని భావించి.. రేవంత్‌రెడ్డి తనపై విమర్శలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఆయన కంటే గట్టిగా తాను మాట్లాడగలనని.. రేవంత్‌రెడ్డికి సమాధానం చెప్పే సత్తా తనకు ఉందని స్పష్టం చేశారు. కానీ తమ అధినేత కేసీఆర్ సూచనలతోనే రేవంత్‌రెడ్డిపై వ్యక్తిగత దూషణలకు తాను దిగటం లేదని చెప్పుకొచ్చారు. చెప్పాలని కేసీఆర్ తనకు చెప్పారని పేర్కొన్నారు. తనను వ్యక్తిగతంగా విమర్శించిన.. ముఖ్యమంత్రి హోదాలో ఉన్నారు కాబట్టి రేవంత్‌రెడ్డిని తాను గౌరవిస్తున్నానని పేర్కొన్నారు మాజీ మంత్రి కేటీఆర్. హైదరాబాద్, జూబ్లీహిల్స్ అభివృద్ధిపై రేవంత్‌రెడ్డి చర్చకు రావాలని సవాల్ విసిరారు. హోంశాఖను పర్యవేక్షిస్తున్న రేవంత్‌రెడ్డి హయాంలో శాంతి భద్రతలు క్షీణించాయని ఫైర్ అయ్యారు. హైదరాబాద్‌లో గన్, డ్రగ్ కల్చర్ పెరిగిందని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో హైదరాబాద్.. చెత్త సిటీ, క్రైం సిటీగా మారిందని విమర్శించారు. అండర్ పాస్‌లు, ఫ్లైఓవర్లు కేసీఆర్ హయాంలోనే నిర్మించామని గుర్తుచేశారు.

# ఇద్దరు బీసీ మంత్రుల ఔట్



హైదరాబాద్,:రాష్ట్ర క్యాబినెట్‌లో భారీ మార్పులు జరగబోతున్నాయని, జూబ్లీహిల్స్ పోలింగ్ అనంతరం ఏ క్షణమైనా మంత్రివర్గంలో మార్పులు సంభవిస్తాయని, మంత్రుల శాఖల్లోనూ భారీ మార్పులు ఉంటాయని ప్రముఖ ఆంగ్ల పత్రిక ‘సౌత్‌ఫస్ట్’ సంచలన కథనాన్ని ప్రచురించింది. తెలంగాణ మంత్రివర్గంపై సౌత్‌ఫస్ట్ ఎడిటర్ జీఎస్ వాసు ప్రత్యేక కథనం రాశారు. ఇందులో అనేక ఆసక్తికర విషయాలను వెల్లడించారు. రాష్ట్ర మంత్రివర్గంలో భారీగా మార్పులుంటాయని జరుగుతున్న ప్రచారానికి బలం చేకూర్చేలా సౌత్‌ఫస్ట్ కథనం ఉన్నది. కాంగ్రెస్ అధిష్ఠానం తెలంగాణ కాంగ్రెస్ నేతలకు షాక్ ఇవ్వనున్నదని కథనంలో పేర్కొన్నారు. పదవులు కోల్పోయే వారి స్థానంలో కొత్తగా ముగ్గురికి అవకాశం కల్పిస్తారని, పొన్నం ప్రభాకర్ స్థానంలో అదే సామా జిక వర్గానికి చెందిన ప్రస్తుత పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌కు, కొండా సురేఖ స్థానంలో బీసీ వర్గానికే చెందిన ఎమ్మెల్సీ, సినీనటి విజయశాంతి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్థానంలో నల్లగొండ నుంచే గిరిజన సామాజిక వర్గానికి చెందిన బాలునాయక్‌కు అవకాశం ఇవ్వబోతున్నట్టు పేర్కొన్నారు. బాలునాయక్‌కు పదవి ఇవ్వడం ద్వారా రాష్ట్రంలో లంబాడాలకు సముచిత స్థానం ఇచ్చినట్టు ఉంటుందని కాంగ్రెస్ పార్టీ భావిస్తున్నదని, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు వెన్నుదన్నుగా లంబాడాలేన్న భావనలో పార్టీ హైకమాండ్‌లో ఉన్నదని కథనంలో ప్రస్తావించారు.

# అభివృద్ధి పనులపై ఫోకస్ పెట్టండి

అమరావతి, నవంబరు5 :ఏ



ఏపీలో జరుగనున్న అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. ఏపీ సచివాలయంలో మొంథా తుపాను నష్టం, అవనిగడ్డ నియోజకవర్గ అభివృద్ధిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బుధవారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకి డిప్యూటీ సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. కృష్ణా నదిపై హై లెవెల్ వంతెనతో దీవుల్లోని గ్రామాలు అనుసంధానం చేసేలా వంతెన నిర్మాణం చేపడుతున్నామని వెల్లడించారు పవన్ కల్యాణ్ఏపీ ప్రభుత్వ నిధులతోపాటు, సాస్కీ పథకం నిధులు మంజూరుకు నిర్ణయం తీసుకున్నామని వివరించారు. కేంద్ర ప్రభుత్వ సాయంతో అవనిగడ్డ పరిధిలో అవుట్ ఫాల్ స్లూయిజ్‌ల పునరుద్ధరణ చేసినట్లు తెలిపారు. నిర్ణీత కాల వ్యవధిలో పనులు పూర్తి చేసే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పుకొచ్చారు. అటవీ శాఖ అనుమతుల కోసం నిలిచిన అభివృద్ధి పనులకూ మోక్షం లభించనుందని తెలిపారు. మొంథా తుఫానులో నష్టపోయిన కౌలు రైతుల వివరాలతో వెంటనే నివేదిక ఇవ్వాలని అధికారులకి ఆదేశాలు జారీ చేశారు పవన్ కల్యాణ్.

# కొత్తపల్లి లో కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక దీప అలంకరణ





**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం సంగారెడ్డి జిల్లా జిల్లా గుమ్మడిదల మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలోని హనుమాన్ ఆలయంలో ప్రత్యేకంగా పువ్వులతో అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా మహిళలు, గ్రామపెద్దలు ఆలయం ముందు దీపాలు అలంకరించి గ్రామంలో పాడి పంటలు అందరు సంతోషంగా బాగుండాలని ఈ సందర్భంగా గ్రామస్తులు కోరుకున్నారు.

# శ్రీరామ్ నాగర్లో సిసి రోడ్డు పనులు ప్రారంభం

**- పాల్గొన్నా ముప్పు శ్రీనివాస్ రెడ్డి**





**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ పరిధి శ్రీరామ్ నగర్ కాలనీ వాసుల పిలుపు మేరకు నూతన సీసీ రోడ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నాగారం మునిసిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి మరియు మాజీ కౌన్సిలర్ మాది రెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రాఘవేంద్రరావు, జనరల్ సెక్రెటరీ శ్రీకాంత్ ,భాస్కర్ రెడ్డి , మాదిరెడ్డి రాజిరెడ్డి , ఆశిష్, కాలనీ వాసులు పాల్గొనడం జరిగింది..

# కప్రా శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ఘనంగా కార్తీక పౌర్ణమివేడుకలు

**- వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ విఠల్ నాయక్.**

**కప్రా మండల వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాప్రా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి సందర్బంగా జరిపిన పూజా కార్యక్రమనన్ని ఘనంగా జరిగేలా చూసిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ట్రస్ట్ బోర్డు సభ్యులు మరియూ చైర్మన్ శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో జరిగిన దీపోస్తవం లో పాల్గొన్న భక్తులకు దేవాలయ కమిటీ చేసిన ఏర్పట్లపట్ల భక్తులు సంతోషాన్ని వ్యక్తం చేసారు. కమిటీ ఏర్పాటు చేసిన స్వల్పకాలంలో భక్తుల మరియు ప్రధాన అర్చకుల సహకారంతో అలయ ప్రగానంలో నిర్మించిన షెడ్డులో మోదటి కార్యక్రమం జరుపుకోటం చాల సంతోషంగా ఉంది అని భక్తులు తెలుపారు. ఈ కార్యక్రమములో ఇ.ఓ. కృష్ణమాచారి, మేడ్చల్ మల్కాజిగిరి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ విటల్ నాయక్ , శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ పొట్టు బాబూరావు, పడమటి మల్లారెడ్డి, నరేందర్ గౌడ్, శ్రీధర్ రెడ్డి , వినోద్, సత్యనారాయణ తధితరులు పాల్గొన్నారు.



# వచ్చే మూడు దశాబ్దాలూ వెక్టర్ డేటాబేస్ లదే

**గీతం ఆతిథ్య ఉపన్యాసంలో పేర్కొన్న మాజీ ప్రొఫెసర్ సి.రాఘవేంద్రరావు**







**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:**రాబోయే మూడు దశాబ్దాలు వెక్టర్ డేటాబేస్ లకు చెందుతాయని, అభివృద్ధి చెందుతున్న డేటా ప్రపంచంలో అందుకు అనుగుణంగా ఉండటానికి గణితంపై పట్టు సాధించాలని హైదరాబాదు విశ్వవిద్యాలయం పూర్వ ప్రొఫెసర్ సి.రాఘవేంద్రరావు సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని గణితం, గణాంకాల విభాగం ఆధ్వర్యంలో 'వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించడంలో డేటా సైన్స్ పాత్ర' అనే అంశంపై బుధవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు.ప్రొఫెసర్ రావు సైన్స్ యొక్క సారాంశం, గణితం యొక్క పాత్ర, డేటా ఆధారిత సమస్య పరిష్కారానికి పెరుగుతున్న ఔచిత్యం గురించి ఆలోచించమని విద్యార్థులను ప్రేరేపించారు. 'అవసరం ఆవిష్కరణకు తల్లి' అని చెబుతూ, ట్రాఫిక్ అంచనాలు, మౌలిక సదుపాయాల ప్రణాళిక, నిర్ణయం తీసుకోవడం వంటి సంక్లిష్ట సవాళ్లను గణిత మోడలింగ్, డేటా సైన్స్ ఎలా పరిష్కరించగలవో ఆయన వివరించారు.శాస్త్రీయ నమూనాల పరిణా మం, అంతర్ విభాగ నైపుణ్యాల ప్రాముఖ్యత, డేటా విశ్లేషణలో గణిత కఠినత యొక్క ఆవశ్యకత గురించి ప్రొఫెసర్ రావు చర్చించారు. డేటా శాస్త్రవేత్తలకు అవసరమైన నైపుణ్యాలను ప్రముఖంగా ప్రస్తావిస్తూ, ఓపెన్-మైండెడ్ నెస్, మోడలింగ్, కమ్యూనికేషన్, విజువలైజేషన్, ఆప్టిమైజేషన్ పద్ధతుల విలువను వివరించారు. వాస్తవ ప్రపంచ సవాళ్లు, విశ్లేషణాత్మక పరిష్కారాల మధ్య వారధిగా గణిత నమూనా తయారీ యొక్క ప్రాముఖ్యతను ప్రొఫెసర్ రావు నొక్కి చెప్పారు. పరిశోధనా ఫలితాలలో ధ్రువీకరణ, స్థిరత్వం యొక్క ప్రాము ఖ్యతను వివరిస్తూ, రాబోయే మూడు దశాబ్దాలు వెక్టర్ డేటాబేస్ లదే అని పునరుద్ఘాటించారు.ఎం.ఎస్సీ డేటా సైన్స్ విద్యార్థులు చిన్న పరిశోధన ప్రాజెక్టులను చేపట్టాలని, ఆవిష్కరణ, వ్యవస్థా పకతకు అవకాశాలను గుర్తించడానికి భారతదేశం యొక్క విజన్ డాక్యుమెంటు 2047ను అధ్యయనం చేయాలని ఆయన ప్రోత్స హించారు.తొలుత, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.మల్లికార్జునరెడ్డి అతిథిని స్వాగతించగా, ప్రొఫెసర్ బీ.ఎం. నాయుడు, డాక్టర్ జాదవ్ గణేష్ ప్రొఫెసర్ రాఘవేంద్రరావును సత్కరించారు.

# ఆటో డ్రైవర్ ఆత్మా హత్య యత్నం చికిత్స పొందుతూ మృతి

**కప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** కుషాయిగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిసరాల్లో ఓ ఆటో డ్రైవర్ ఆత్మహత్యకు పాల్పడి మరణించిన ఘటన మంగళవారం రాత్రి వెలుగులోకి వచ్చింది. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో చిక్కుకోవడంతో మనస్తాపానికి గురై ఈ దారుణానికి ఒడిగట్టినట్లు పోలీసులు వెల్లడించారు.పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి:భగత్ నగర్, జమ్మిగడ్డ జవహర్ నగర్‌కు చెందిన సింగిరెడ్డి మీన్ రెడ్డి (32) అద్దె ఆటో (నంబర్ ఏపి 28 వై 1789) నడుపుతూ జీవనోపాధి సాగించేవాడు. తేదీ: 04.11.2025 మంగళవారం రాత్రి 8.30 గంటల సమయంలో రాధికా ఎక్స్ రోడ్ వద్ద కుషాయిగూడ ట్రాఫిక్ పోలీసులు నిర్వహిస్తున్న డ్రంక్ డ్రైవ్ చెకింగ్‌లో మద్యం సేవించి అక్రమంగా వాహనం నడిపినట్టుగా గుర్తించారు. దీంతో అతను నడుపుతున్న ఆటోను సీజ్ చేసి, "నీ తరపున మద్యం సేవించని వ్యక్తి వస్తే ఆటో అప్పగిస్తాం" అని పోలీసులు



తెలిపారు.ఈ సంఘటన తర్వాత తీవ్ర మనస్తాపానికి గురైన మీన్ రెడ్డి రాత్రి సుమారు 10.20 గంటల సమయంలో ట్రాఫిక్ స్టేషన్ దగ్గరే పెట్రోల్ పోసుకొని నిప్పు పెట్టుకున్నాడు. దీనిని గమని ంచిన పక్కవారు, పోలీసులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చి గాంధీ ఆసుపత్రికి తరలించారు. అయితే గాయాల తీవ్రత ఎక్కువగా ఉండటంతో అతను తేదీ: 05.11.2025 ఉదయం 5.10 గంటల సమయంలో చికిత్స పొందుతూ మరణించాడు.మద్యపాన అలవాటు, ఆర్థిక ఇబ్బం దులు కారణం మీన్ రెడ్డి దీర్ఘకాలంగా మద్యానికి బానిసై ఉందని, అద్దెకు తీసుకున్న ఆటోను పోలీసులు సీజ్ చేయడంతో యజమాని అడుగుతాడేమోనన్న భయంతో మనోవేదనకు గురై ఆత్మాహుతికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.ఈ ఘటనపై మల్కాజ్గిరిపోలీసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# కీసరగుట్టలో కార్తీక పౌర్ణమి

**- భక్తులతో కోలాహలంగా శ్రీరామలింగేశ్వర ఆలయం..**







**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర లో కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా కీసరగుట్టలోని శ్రీ భవాని శివదుర్గ సమేత స్వయంభూ శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయం భక్తులతో రద్దీగా కనిపించింది. వేకువజాముననే భారీ సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారి దర్శనం కోసం క్యూలైన్లలో నిలబడ్డారు.భక్తులు గంగాజలంతో స్వామివారికి అభిషేకాలు చేస్తూ హరహర శంభో నినాదాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఆలయ ప్రాంగణంలో ఉన్న శివలిం గాలకు మహిళలు పాలాభిషేకాలు చేయగా, కుటుంబ సమేత ంగా కార్తీక దీపాలు వెలిగించి తమ మొక్కులు చెల్లిం చుకున్నారు.భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. శానిటేషన్, తాగునీటి సదుపాయం, భద్రతా చర్యలను బలోపేతం చేయడంతో భక్తులకు ఎటువంటి అంత రాయం లేకుండా దర్శనం జరుగుతోందని ఆలయ చైర్మన్ తటాకం నారాయణ శర్మ, కార్యనిర్వాహణ అధికారి కట్ట సుధాకర్ రెడ్డి తెలిపారు.కార్తీక పౌర్ణమి సందర్భంగా నిర్వహిన ప్రత్యేక పూజల్లో భక్తులు పాల్గొనడంతో కీసరగుట్టలో పండుగ వాతావరణం నెలకొం

# మల్లాపూర్ సమగ్రాభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం : నెమలి అనిల్ కుమార్

**- ప్రత్యేక చొరవ చూపినా ఎం పి ఆర్**





**కప్రా మండల వాస్తవ తెలంగాణ న్యూస్**

మేడ్చల్ జిల్లా కాప్రా మండలం మల్లాపూర్ డివిజన్ ఓల్డ్ మల్లాపూర్, ఎస్ వి నగర్ కాలనీలో సిఎం నిధులతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం అయ్యాయి,ఉప్పల్ కాంగ్రెస్ ఇంఛార్జి మందుముల పరమేశ్వర రెడ్డి సహకారం తో , గ్రేటర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనీల్ కుమార్ చొరవ తీసుకొని సిఎం నిధులతో పనులు ప్రారంభించారు. ఈరోజు సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ నాయకులు నెమలి అనీల్ కుమార్ పరిశీలి ంచారు.కొద్ది సంవత్సరాలుగా దారి నిర్మాణ పనులు చేపట్టాలని కాలనీ వాసులు విన్నపం మేరకు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నడిరోడ్డులో రక్తచరిత్ర౨ జగద్గిరిగుట్టలో యువకుడిపై కత్తి దాడి

**- దుండగుల అరాచకానికి స్థానికుల్లో భయం పోలీసులు దర్యాప్తు ప్రారంభం**

**జగద్గిరిగుట్ట, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** జగద్గిరిగుట్టలో మధ్యాహ్నం వేళ జరిగిన కత్తి దాడి ఘటన స్థానికులను ఉలిక్కిపడేలా చేసింది. జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని బస్టాండ్ వద్ద ఇద్దరు వ్యక్తులు ఓ యువకుడిపై కత్తులతో దాడి చేశారు. దాడిలో యువకుడు తీవ్రంగా గాయపడటంతో అక్కడే రక్తపు మడుగులో కుప్పకూలిపోయాడు. వెంటనే అప్రమత్తమైన ప్రజలు అతడిని సమీపంలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. స్థానిక సాక్షులు తెలిపిన వివరాల



ప్రకారం, దాడికి గురైన యువకుడితో దుండగులకు పాత విభేధాలు ఉన్నట్లు అనుమానిస్తున్నారు. ఘటన అనంతరం దుండగులు అక్కడినుంచి పరారైనట్లు తెలిసింది. సమాచారం అందుకున్న జగద్గిరిగుట్ట పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. సీసీ కెమెరా ఫుటేజ్ ఆధారంగా నిందితుల గుర్తింపుకు చర్యలు ప్రారంభించారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో ఒకింత భయానక వాతావరణం నెలకొంది. ప్రజలు రోడ్లపై చర్చించుకుంటూ భద్రతా చర్యలు పెంచాలని కోరుతున్నారు. గాయపడిన యువకుడి పరిస్థితి ప్రస్తుతం ఆందోళనకరంగా ఉందని ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# చందిప్ప మరకత శివాలయానికి, శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయానికి పోటెత్తిన భక్తులు





**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** రంగారెడ్డి జిల్లా, శంకర్ పల్లి మండలం చందిప్ప గ్రామంలోని 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం ఉదయం రెండు గంటల నుండి స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. శివనామస్మరణతో ఆలయం మార్మోగింది. మరకత శివలింగ దర్శనానికి భక్తులు పోటెట్టడంతో ఆలయ నిర్వాహకులు అభిషేకాలు రద్దుచేసి, భక్తులకు నేరుగా దర్శనం కల్పించారు. దేవాలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన వితరణ చేశారు. ఇది ఇలా ఉండగా పల్లె శంకర్ పల్లి లోని శ్రీ రాజరాజేశ్వర దేవాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా శివలింగానికి పూజలు, అభిషేకాలు భక్తులు నిర్వహించారు. దేవాలయానికి భక్తులకు చిన్న శంకర్ పల్లి కి చెందిన

# డివైడర్ పైకి ఎక్కిన ఆర్టీసీ బస్సు తప్పిన ప్రమాదం



**పటాన్ చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** గురువారం పటాన్ చెరు మండలం ముత్తంగి జాతీయ రహదారిపై మేడ్చల్ నుంచి ఇస్నాపూర్ వెళ్తున్న ఆర్టీసీ బస్సు డివైడర్పైకి ప్రమాదవశాత్తు దూసుకెళ్లింది. అదృష్టవశాత్తు బస్సులో ఉన్న ప్రయాణికులు వెంటనే అప్రమత్తమై కిందకు దిగడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

# దమ్మాయిగూడ అణుశక్తి నగర్ వాటర్ ట్యాంక్ రోడ్ మూసివేత

**ఎతీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా..సిద్దార్థ కాలనీ వాసులు.**

**ఎ సమస్య పరిష్కారానికి వర్డ్ ఆఫీసర్లు కృషి చేయాలి.. కాలనీ వాసులు.**

**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలో అణుశక్తి నగర్ వాటర్ ట్యాంక్ నుండి సిద్దార్థ కాలనీకి వచ్చే ప్రధాన రహదారిని కొందరు వ్యక్తులు అక్రమంగా మూసివేయడం వల్ల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కాలనీకి నేరుగా వచ్చే దారి మూసుకుపోవడం వల్ల.ప్రజలు వందల మీటర్లు అదనంగా తిరిగి మెయిన్ రోడ్ ద్వారా మాత్రమే రాకపోకలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. సిద్దార్థ కాలనీ వాసులు మాట్లాడుతూ, పిల్లలు స్కూల్‌కు వెళ్లడం, వృద్ధులు హాస్పిటల్‌కు వెళ్లడం, ప్రతి రోజు ఉద్యోగాలకు వెళుతున్న ప్రజలకు ఇది పెద్ద ఇబ్బంది. దారి మూసివేయడానికి ఎలాంటి



అధికారం ఎవరికీ లేదు అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా మేము అధికారులు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చినా పట్టించుకోవడం లేదు. మా సమస్యలను ఎవరూ లెక్క చెయ్యడంలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాక, కాలనీలో వున్నరహదారిపై ఇటీవల అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు ప్రారంభించి, వాటిని మధ్యలోనే ఆపివేయడం వల్ల పరిస్థితి మరింత దారుణమైంది. రోడ్డు బంద్ చేసిన వారు తమ ప్రయోజనం కోసం ప్రజల ప్రయాణ హక్కులను దెబ్బతీస్తున్నారని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

# రాత్రి పూట త్వరగా భోజనం చేయాలని చెబుతున్న సైంటిస్టులు ఎందుకో తెలిస్తే మీరు కూడా అలాగే చేస్తారు.



పూర్వం ప్రజలు రోజూ శారీరక శ్రమ చేసే వారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను కలిగి ఉండేవారు. రోజూ బలవర్ధకమైన ఆహారం తినేవారు. అంతేకాదు రాత్రి పూట త్వరగా భోజనం చేసేవారు. త్వరగా నిద్రించేవారు. ఉదయం త్వరగా నిద్రలేచేవారు. ఇలా అన్ని రకాలుగా వారు ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించేవారు. కనుకనే ఎన్నో ఏళ్ల పాటు వారు ఆరోగ్యంగా జీవించగలిగారు. అయితే అప్పట్లో ప్రజలు అంత ఆరోగ్యంగా ఉండడానికి కారణం పౌష్టికాహారం తీసుకోవడం మాత్రమే కాకుండా రాత్రి పూట త్వరగా భోజనం చేయడమే అని చెప్పవచ్చు. సైంటి స్టులు ఈ విషయంపై అధ్యయనాలు కూడా చేపట్టి వాస్తవమే అని తేల్చారు. ఈ క్రమంలోనే రాత్రి త్వరగా భోజనం చేయాలని, దీని వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని సూచిస్తున్నారు.

**బరువు తగ్గేందుకు..**

రాత్రి పూట త్వరగా భోజనం చేయడం వల్ల అనేక వ్యాధులు, అనారోగ్య సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. భోజనాన్ని కనీసం రాత్రి 7.30 గంటల లోపు ముగించాల్సి ఉంటుంది. రాత్రి పూట త్వరగా భోజనం చేయడం వల్ల శరీర మెటబాలిజం మెరుగు పడుతుంది. దీంతో క్యాలరీలు సులభంగా ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలనుకునే వారు కచ్చితంగా రాత్రి పూట త్వరగా భోజనం చేయాలి. దీని వల్ల మనం తిన్న ఆహారం నుంచి వచ్చే శక్తిని ఖర్చు పెట్టేందుకు శరీరానికి తగిన సమయం లభిస్తుంది. దీంతో క్యాలరీలు సులభంగా ఖర్చవుతాయి. కొవ్వు కరిగి అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలని చూస్తున్నవారు తప్పనిసరిగా ఈ సూచనను పాటించాల్సి ఉంటుంది. రాత్రి పూట త్వరగా భోజనం చేయడం వల్ల శరీరంలో కొవ్వు అధికంగా చేరకుండా చూసుకోవచ్చని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. దీని వల్ల ఊబకాయం బారిన పడకుండా ఉంటారు.

**క్యాన్సర్ రాకుండా..**

రాత్రి పూట త్వరగా భోజనం చేయడం వల్ల క్యాన్సర్ రాకుండా చూసుకోవచ్చని సైంటిస్టులు చెబుతున్నారు. రాత్రి పూట త్వరగా భోజనం చేస్తే క్యాన్సర్లు వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయని అంటున్నారు. త్వరగా భోజనం ముగించే పురుషులకు 26 శాతం వరకు క్యాన్సర్ ముప్పు తగ్గుతుంది. అదే స్త్రీలకు అయితే 16 శాతం వరకు క్యాన్సర్ వచ్చే ముప్పు తగ్గుతుంది. రాత్రి త్వరగా భోజనం చేసి త్వరగా నిద్రించడం వల్ల ఉదయం త్వరగా నిద్రలేస్తారు. దీని వల్ల నిద్రలేమి ఉండదు. పైగా ఉదయం నిద్ర లేచిన వెంటనే యాక్టివ్‌గా ఉన్నట్లు ఫీలవుతారు. శరీరానికి శక్తి లభించినట్లు ఉత్సాహం వస్తుంది. రోజంతా శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. యాక్టివ్‌గా పనిచేస్తారు. ఉత్సాహంగా ఉంటారు. బద్ధకం పోతుంది.

**జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి.**

రాత్రి పూట త్వరగా భోజనం చేస్తే జీర్ణ వ్యవస్థకు కావల్సినంత విశ్రాంతి లభిస్తుంది. దీని వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయగలుగుతుంది. జీర్ణ వ్యవస్థలో ఉండే అవయవాలు సులభంగా మరమ్మత్తులకు గురవుతాయి. దీని వల్ల జీర్ణ సమస్యలు తగ్గిపోతాయి. ముఖ్యంగా గ్యాస్, అసిడిటీ, మలబద్దకం, అజీర్తి తగ్గుతాయి. అలాగే రాత్రి త్వరగా భోజనం చేస్తే నిద్రించే సమయానికి ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. దీంతో నిద్ర చక్కగా పడుతుంది. రాత్రి పూట భోజనానికి, నిద్రకు మధ్య కనీసం 3 గంటల వ్యవధి ఉండాలని వైద్యులు చెబుతుంటారు. కనుక త్వరగా భోజనం చేయడం వల్ల నిద్రకు భంగం కలగదు. పైగా మరుసటి రోజు ఉదయం కూడా త్వరగా నిద్రలేస్తారు. ఇలా ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడుతుంది. ఇక రాత్రి పూట త్వరగా భోజనం చేసేవారికి గుండె జబ్బులు వచ్చే అవకాశాలు సైతం చాలా తక్కువగా ఉంటాయని సైంటిస్టులు చేపట్టిన్ల తేలింది. కనుక రాత్రి పూట త్వరగా భోజనం చేస్తుంటే ఎన్నో లాభాలను పొందవచ్చు.

రాత్రి పూట త్వరగా భోజనం చేయడం వల్ల క్యాన్సర్ రాకుండా చూసుకోవచ్చని సైంటిస్టులు చెబుతున్నారు. రాత్రి పూట త్వరగా భోజనం చేస్తే క్యాన్సర్లు వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయని అంటున్నారు. త్వరగా భోజనం ముగించే పురుషులకు 26 శాతం వరకు క్యాన్సర్ ముప్పు తగ్గుతుంది. అదే స్త్రీలకు అయితే 16 శాతం వరకు క్యాన్సం

రాత్రి పూట త్వరగా భోజనం చేయడం వల్ల క్యాన్సర్ రాకుండా చూసుకోవచ్చని సైంటిస్టులు చెబుతున్నారు. రాత్రి పూట త్వరగా భోజనం చేస్తే క్యాన్సర్లు వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయని అంటున్నారు. త్వరగా భోజనం ముగించే పురుషులకు 26 శాతం వరకు క్యాన్సర్ ముప్పు తగ్గుతుంది. అదే స్త్రీలకు అయితే 16 శాతం వరకు క్యాన్సర్ వచ్చే ముప్పు తగ్గుతుంది. రాత్రి త్వరగా భోజనం చేసి త్వరగా నిద్రించడం వల్ల ఉదయం త్వరగా నిద్రలేస్తారు. దీని వల్ల నిద్రలేమి ఉండదు. పైగా ఉదయం నిద్ర లేచిన వెంటనే యాక్టివ్‌గా ఉన్నట్లు ఫీలవుతారు. శరీరానికి శక్తి లభించినట్లు ఉత్సాహం వస్తుంది. రోజంతా శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. యాక్టివ్‌గా పనిచేస్తారు. ఉత్సాహంగా ఉంటారు. బద్ధకం పోతుంది.

# మూడున్నర దశాబ్దాల నిరక్షణకు తెర

**- షిరిడీ నగర్ కాలనీలో రూ. 75 లక్షల వతో నూతన సి.సి.రోడ్ల నిర్మాణం..**

**- కార్పొరేటర్ స్వర్ణ రాజ్ శివమణి**

**కప్రా మండల వాస్తవ తెలంగాణ న్యూస్/**

మేడ్చల్ జిల్లా కప్రా మండలలో కప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి కాప్రా డివిజన్ లోని షిరిడీ నగర్ కాలనీలో నూతన అంతర్గత సి. సి. రోడ్ల నిర్మాణం పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా స్వర్ణరాజ్ శివమణి మాట్లాడుతూ ..కాప్రా డివిజన్ ఎల్లారెడ్డిగూడాలోని షిరిడీనగర్ కాలనీ ఏర్పడి సుమారు 38 సంవత్సరాలనుండి అంతర్గత రోడ్ల నిర్మాణం లేకుండా గుంతలమయమైన గతుకుల రోడ్లతో తీవ్ర అవస్థలుపడ్డామని కాలనీ వాసులు ఈ సమస్యను తన దృష్టికి తీసుకొచ్చారన్నారు. కాలనీ వాసులు తెలిపిన వెంటనే తాను స్వయంగా సంబంధిత అధికారులతో కలిసి పర్యటించి సి. సి. రోడ్ల నిర్మాణం పనులకు ప్రతిపాదనలు తయారు చేయించి జోనల్ కమీషనర్ తెలిపి వారిని షిరిడీ నగర్ కాలనీ పర్యటనకు ఆహ్వానించామన్నారు. జోనల్ కమీషనర్ తో షిరిడీ నగర్ లో పర్యటనచేసి, వారితో రూ.75 లక్షల నిధులు మంజూరు చేయించామన్నారు. ఈరోజు అంతర్గత సి. సి. రోడ్ల నిర్మాణ



పనులు ప్రారంభించి కాలనీ వాసులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామన్నారు. ప్రభుత్వ సహకారం, జోనల్ కమీషనర్ ప్రోత్సాహంతో తాను ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చగలుగుతున్నానన్నారు. కాప్రా డివిజన్ అభివృద్ధికి అహర్నిశలు పాటుపాడుతున్నానన్నారు.షిరిడీ నగర్ కాలనీ వాసులు సరైన రోడ్లు లేక దశబ్దంన్నర పైగా తీవ్ర అవస్థలు పడి, అధికారులకు, నాయకులకు ఎన్నో వినతి పత్రాలు అందించి విసిగిపోయి తాము కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి కి తెలియపర్చిన వెంటనే స్పందించి జోనల్ కమీషనర్ ని తొడ్కొనివొచ్చి నిధులు మంజూరు చేయించి ఈరోజు సి. సి. రోడ్ల పనులు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ ని శాలువాతో ఘనంగా సన్మానించి ధన్యవాదములు తెలుపుతూ అభినందించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఏ ఎం సి మాజీ డైరెక్టర్ కొబ్బనూరి నాగరాజు, కాంగ్రెస్ నాయకులు పి పవన్ కుమార్,మనోజ్, ఆకుల సంతోష్, మూర్తుజా, యస్వంత్, దయాకర్, శివ, అభి తదితరులు మరియు షిరిడీ నగర్ కాలనీ రెసిడెన్సియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రిజ్వాన్ ఖాన్(కాంగ్రెస్ నాయకులు ), సభ్యులు సత్యం, చెన్నారెడ్డి, మౌలాలి, వెంకట్ రామ్ రెడ్డి, నిఖిల్ రెడ్డి, వెంకటేష్, శ్రీనివాస్, సాయి కిరణ్, ఫరుఖ్ ఖాన్ పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నాడు

**నర్సాపూర్, నవంబర్ 5 :** జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నాడని బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షుడు రాధామల్లేశ్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం నర్సాపూర్ పట్టణంలోని అసెంబ్లీ బీజేపీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాకిస్తాన్‌లో బాంబులు వేయడం చేతకాదు కానీ ఇక్కడ ప్రచారానికి వస్తున్నారని అనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.ముఖ్యమంత్రి మతిస్థిమితం లేని లేదని ఎద్దేవా చేశారు. ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్‌కు భారతదేశం నరేంద్రమోదీ ఆధ్వర్యంలో చుక్కలు చూపించడం జరిగిందని.. ఇది ప్రపంచానికి తెలుసని గుర్తుచేశారు. అబద్దాల మాటలు చెప్పి గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి ఇంకా కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని మండిపడ్డారు. ఈ రోజు రేవంత్‌రెడ్డి మాటలు నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని చురకలంటించారు.తెలంగాణలో ఇటీవల కురిసిన వర్షాలకు ధాన్యం తడిసిపోయాయని, ఇప్పటి వరకు కూడా ఎక్కడ ఐకేపీ సెంటర్లు సరిగ్గా ప్రారంభం చేయలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రైతుల గురించి ఆలోచించి.. వారు పండించిన పంటను తక్షణమే కొనుగోలు చేయాలని డిమాండ్



చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సురేశ్, రమేశ్ గౌడ్, నారాయణరెడ్డి, బాలరాజు తదితరులు

# ఎటుపోయిందో రాజీవ్ యువ వికాసం ఎప్పుడొస్తుందో చేతికి రుణం

**హైదరాబాద్ :** నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభు త్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించింది. అయితే దీనికి దరఖాస్తుదారు సిబిల్ స్కోరు కీలకం. పథకం కింద ఐదు కేటగిరీలుగా విభజించి ప్రభుత్వం యూనిట్లను మంజూరు చేస్తుం ది. బ్యాంకు రుణాలతో పాటు కొంత సబ్సిడీ ఇస్తుంది. దీని కోసం యువత ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు.నెలలు గడుస్తున్నా స్పష్టత లేదు : ఆ తర్వాత ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సిబిల్? స్కోరు మెరుగ్గా ఉన్న వారిని ఎంపిక చేసి ఆర్థిక సాయం మంజూరు చేస్తారని భావించినా, ఇప్పటికీ అమలు కాలేదు. వాయిదా పడిన తర్వాత ఎలాంటి స్పష్టత లేదు. యువత స్వయం ఉపాధి కోసం ప్రభుత్వం ప్రతిష్ఠా త్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం కోసం దరఖాస్తులు సమర్పించి ఆరు నెలలు పూర్తవుతున్నా ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో యువత నిరుత్సాహానికి గురవు తున్నారు.అయితే జూన్ 2వ తేదీన రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాయితీ రుణాల మంజూరు పత్రాలను పంపిణీ చేయాల్సి ఉండగా, చివరి క్షణంలో ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. సబ్సిడీ రుణాల పంపిణీపై సందిగ్ధత నెలకొనడంతో దరఖాస్తుదారులు ప్రభుత్వ కార్యాలయాలకు పరుగులు తీస్తున్నారు.కేవలం రూ.4 లక్షల యూనిట్లకే ప్రాధాన్యం : యువ వికాసం పథకానికి



నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనార్టీ సామాజిక వర్గాల నుంచి మొత్తం 79,493 దరఖాస్తులు వచ్చాయి. సర్కారు రూ.50 వేల నుంచి రూ.4 లక్షల వరకు రాయితీ రుణాల మంజూరుకు ప్రణాళికలు రూపొ ందించడంతో చాలా మందికి రూ.3 లక్షల నుంచి రూ.4 లక్షల యూనిట్లకే ప్రాధాన్యమిచ్చారు. దరఖాస్తులను సంబంధిత పంచా యతీలు, మున్సిపాలిటీ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలి ంచారు.దరఖాస్తుదారుల సిబిల్ స్కోర్, రుణ బకాయిలను తనిఖీ చేసి ఇచ్చిన నివేదికలు, స్థానిక ఎమ్మెల్యేలు సూచించిన జాబితా ఆధారంగా జిల్లా, మండల స్థాయి కమిటీలు లబ్ధిదారుల ఎంపిక కసరత్తు చేశారు. ఎంపిక ప్రక్రియను నిలిపివేయాలని జిల్లా అధికారులకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావడంతో రుణాల మంజూరుకు బ్రేక్‌పడింది.సర్కార్ వాయిదాతో జాబితా పక్కన : దరఖాస్తుల్లో ముందుగా రూ.50 వేలు, రూ.లక్ష యూనిట్లను ఇచ్చేందుకు ప్రణాళిక చేశారు. ప్రారంభంలో వెయ్యి యూనిట్లను ఇచ్చేందుకు జాబితాను తయారు చేశారు. ఈ తర్వాత ప్రభుత్వం వాయిదా వేయడంతో జాబితా పక్కన పెట్టారు. ఈ పథకంపై ఎన్నో ఆశలు పెట్టుకున్న అన్ని కులాల నిరుద్యోగులు ప్రభుత్వం ఏం చేస్తుందోనని ఆందోళన చెందుతున్నారు.రూ.50వేల నుంచి రూ.4 లక్షల వరకు : ఈ పథకం కింద ఎంపికైన వారికి రూ.50 వేల నుంచి రూ.4 లక్షల వరకు ఆర్థిక సాయం అందిస్తారు. ఇందులో బ్యాంకు రుణం కొంత. మిగిలింది వివిధ కార్పొరేషన్లు రాయితీగా అందిస్తాయి. ఆర్థిక సాయంతో నచ్చిన యూనిట్లను నెలకొల్పి జీవనోపాధి పొందుతారు. రూ.50 వేల యూనిట్?కు కార్పొరేషన్లు పూర్తి సబ్సిడీ అందిస్తాయిఒకవేళ రూ. లక్షలోపు రుణం తీసుకుంటే 80 శాతం, రూ.లక్ష నుంచి రూ.2 లక్షలు తీసుకుంటే 70 శాతం, రూ. 4 లక్షలకు 60 శాతం సబ్సిడీ వస్తుంది. మిగితాదే బ్యాంకు రుణం. బ్యాంకు రుణం ఇవ్వడానికి అంగీకరిస్తేనే పథతం మంజూరవుతుంది. ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తుల్లో ఎక్కువగా బీసీలవే ఉన్నాయి.

# జూబ్లీహిల్స్ ప్రజలు దొంగ సర్వేలను నమ్మరు

**హైదరాబాద్:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఏబీఎన్‌తో మాట్లాడారు. తాను చదువుకున్న వ్యక్తినని, ప్రజల కోసం నిజాయితీగా పని చేయాలనే సంకల్పంతో రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. తనపై బీఆర్ఎస్ తప్పు డు ఆరోపణలు చేస్తోందని నవీన్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు తనపై తప్పుడు నిందలు వేస్తూ, అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు.జూబ్లీహిల్స్ ప్రజలు దొంగ సర్వేలను నమ్మరని పేర్కొన్నారు. గతంలో తమ గల్లీకి ఎమ్మెల్యే కూడా రాలేదని, ఇప్పుడు సీఎం వస్తున్నారని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి తనను కుడి భుజంగా భావించడం తమ అదృష్టమని ఆయన పేర్కొన్నారు.తన తండ్రి గతంలో కేసీఆర్‌కు సహాయం చేశారన్న నవీన్ యాదవ్, కేసీఆర్ తమ ఇంటికి వచ్చి సహాయం అడిగారని, శత్రువు ఇంటికి వచ్చినా సహాయం చేస్తామని నవీన్ యాదవ్ అన్నారు. 2018లో తనకు అవకాశం ఇవ్వకుండా బీఆర్ఎస్ అడ్డుకుందని ఆయన విమర్శించారు. తనపై వస్తున్న విమర్శలను పట్టించుకోనని, బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి ఆధారంగా ఓట్లు అడగాలని ఆయన సూచించారు.



# రూ.500 కోట్ల విలువైన స్థలాన్ని కాపాడిన హైడ్రా

**హైదరాబాద్ :** రేవంత్ సర్కార్ తీసుకువచ్చిన హైడ్రా .. హైదరాబాద్ నగరంలోని అక్రమార్కుల గుండెల్లో గుబులు పుట్టిస్తోంది. హైడ్రా ఏర్పాటు కన్నా ముందు నగరంలో భూకబ్జాదారులు, ఆక్రమణ దారులు, అక్రమ నిర్మాణాలకు పాల్పడే వారు రెచ్చిపోయేవారు. తమ ఇష్టారాజ్యం అన్నట్లు ప్రవర్తించేవారు. వారి ఆగడాలకు హైడ్రా చెక్ పెట్టింది. ఆక్రమణలు, అక్రమ నిర్మాణాల గురించి సమాచారం అందితే చాలు.. హైడ్రా బుల్డోజర్లు దూసుకుపోతు న్నాయి. అక్రమ నిర్మాణాలను అడ్డంగా కూల్చి వేస్తున్నాయి. పేద, ధనిక తేడా లేకుండా అక్రమార్కుల పట్ల కఠినంగా వ్యవహరిస్తుం ది హైడ్రా.హైడ్రా కేవలం అక్రమ నిర్మాణాలను కూల్చడమే కాక నగరంలో చెరువులు, నాలాలు, కుంటలు తదితర ప్రభుత్వ స్థలాల రక్షణ దీని ప్రధాన ధ్యేయం. అయితే హైడ్రా మీద కొందరు విమర్శలు చేస్తోన్న.. అది మాత్రం దాని పని అది చేసు కుంటూ పోతుంది. ఎన్ని విమర్శలు ఎదురైనా వెనకడుగు వేయడం లేదు. నగరంలో వందల, వేల కోట్ల రూపాయల విలు వైన ప్రభుత్వ భూములను కబ్జా కోరల నుంచి విడిపించి వాటిని పరిరక్షిస్తోంది. విమర్శలు ఎలా ఉన్నా నగరవాసులు మాత్రం హైడ్రాకు భారీ స్థాయిలో మద్దతు




తెలుపుతున్నారు. తాజాగా హైడ్రా అరుదైన సత్కారాన్ని అందుకుంది. హైదరాబాద్ మణికొండ వాసులు హైడ్రాకు అభినందన సభ ఏర్పాటు చేశారు. హైడ్రాకు తమ పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఆ వివరాలు..తాజాగా హైడ్రా మణికొండ మునిసిపాలిటీలో ఐదు వందల కోట్ల విలువైన ప్రభు త్వ భూమిని కాపాడింది. దీంతో మణికొండవాసులు హైడ్రాపై ప్రశంసలు కురిపించడమే కాక.. అభినందన సభ ఏర్పాటు చేశారు. మణికొండలోని మర్రిచెట్టు దగ్గర ఉన్న ప్రభుత్వ భూమిని కాపాడిన హైడ్రాకు స్థానికులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.భూముల ధరలు ఆకాశాన్నంటుతున్న వేళ హైడ్రా.. నగరంలో కబ్జా కోరల్లో చిక్కుకున్న ప్రభుత్వ స్థలాలను, పార్కులను కాపాడుతుంది. దీనిలో భాగంగానే మణికొండ మున్సిపాలిటీలో పదుల సంవత్సరాల నుంచి కబ్జాల చెరలో చిక్కుకున్న ప్రభుత్వ భూమితో పాటు పార్కులకు కూడా హైడ్రా విముక్తి కల్పించింది. దీనిలో భాగంగానే హైడ్రా హైడ్రా మణికొండలో దాదాపు రూ. 500 కోట్ల విలువైన భూమిని కబ్జా కోరల నుంచి కాపాడింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వానికి, హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు మణికొండలోని 32 కాలనీల అసోసియేషన్ సభ్యులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

# డివైడర్‌పైకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు బెంబేలెత్తిపోయిన ప్రయాణికులు

**సంగారెడ్డి జిల్లా, నవంబర్ 5:** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల బస్సు ప్రమాదం ఘటన ఎంతటి విషాదాన్ని నింపిందో అందరికీ తెలిసిందే. బస్సును టిప్పర్ లారీ ఢీకొట్టడంతో అందులోని కంకర బస్సులో పడి దాదాపు 19 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన మరువక ముందే తెలంగాణలో మరో ప్రమాదం చోటు చేసుకుంది. సంగారెడ్డి జిల్లాలో ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైంది. దీంతో బస్సులోని ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.జాతీయ రహదారి 65 సమీపంలో పటాన్‌చెరు మండలం ముత్తంగి వద్ద ఆర్టీసీ బస్సుకు ప్రమాదం జరిగింది. ముందు ఉన్న కారును తప్పించబోయి బ్రేక్ ఫెయిల్ అవడంతో బస్సు డివైడర్‌పైకి దూసుకెళ్లి విద్యుత్ స్తంభానికి ఢీకొట్టింది. ప్రమాద సమయంలో బస్సులో 20 మంది ప్రయాణికులు ఉన్నారు. అయితే ప్రయాణికులు ఎవరూ కూడా గాయపడకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. ప్రమాదానికి గురైన బస్సు మేడ్చల్ డిపోకు చెందింది. మేడ్చల్ నుంచి ఇస్నాపూర్ వెళ్తుండగా ప్రమాదం జరిగింది. సమాచారం అందిన వెంటనే పటాన్‌చెరు పోలీసులు సంఘటనా స్థలికి చేరుకున్నారు. బస్సులో సాంకేతిక లోపం కారణంగా ప్రమాదం జరిగిందని పోలీసులు నిర్ధారించారు. అయితే ఆర్టీసీ బస్సులకు వరుసగా జరుగుతున్న ప్రమాదాలతో ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్న పరిస్థితి.



# రేవంత్ రెడ్డి మెదడులో చెత్త ఉన్నది

**హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురించి నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని, రేవంత్‌రెడ్డి మెదడులో చెత్త ఉన్నదని, ఆ చెత్తను పక్కకు తొలగించి మాట్లాడాలని బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ నాయకుడు అబ్దుల్ ముఖీ చాంద్ మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఉన్నందుకే ముస్లింలు ఉన్నారు, ముస్లింలకు ఇజ్జత్ ఉన్నదని జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించడాన్ని చాంద్ తీవ్రంగా తప్పుపట్టారు.సీఎం రేవంత్‌రెడ్డి ఆరెస్సెస్ విద్యార్థి అనే విషయం ముస్లింలు అందరికీ తెలుసని, ఆయన ముస్లింలను బెదిరింపులకు గురిచేసేందుకు ప్రయత్నిస్తున్నాడని అబ్దుల్ ముఖీ ఆరోపించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రేవంత్‌రెడ్డి కలిసి ముస్లింలను బెదిరిస్తున్నారని, వారి బెదిరింపులకు ముస్లింలు భయపడరని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా ముస్లింల కోసం చేసింది ఏమీ లేదని మండిపడ్డారు.ముస్లింలకు మంత్రి పదవి ఇస్తామని చెప్పి ఇన్నాళ్లుగా ఆ మాటను నిలబెట్టుకోలేదని, ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ముస్లింల ఓట్ల కోసం అజారుద్దీన్‌ను మంత్రిని చేశారని అబ్దుల్ ముఖీ చాంద్ విమర్శించారు.సీఎం రేవంత్‌రెడ్డి ముస్లింలను అవమానించేలా మాట్లాడారని, ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలని మరో బీఆర్ఎస్ నేత డిమాండ్ చేశారు. సీఎం క్షమాపణలు చెప్పకపోతే కాంగ్రెస్ పార్టీకి చెందిన ముస్లిం నేతలను జూబ్లిహిల్స్ నియోజకవర్గంలో తిరగనివ్వమని హెచ్చరించారుజూబ్లిహిల్స్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అరటిపండ్ల వ్యాపారం చేసుకునే ముస్లింల షాపులను, గోదాములను మూసేసిందని ఆయన ఆరోపించారు. సీఎం కాంగ్రెస్ ఉన్నందుకే ముస్లింలు ఉన్నారని అంటున్నారని, మీ ప్రభుత్వంలో అన్యాయానికి గురవుతున్న ముస్లింలు మీకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. రహమత్‌నగర్ కార్పొరేటర్ షఫీ హోటల్‌ను మూసేశారని, షఫీ ముస్లిం కాదా..? అని నిలదీశారు.




# ఎంపీ నగేష్ ఇంటిని ముట్టడించిన బీఆర్ఎస్ నేతలు



**ఆదిలాబాద్ :** పత్తి కొనుగోళ్లలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) వైఖరిని నిరసిస్తూ బుధవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన బీజేపీ ఎంపీ నగేష్ ఇంటి ముట్టడి కార్యక్రమం ఉద్రిక్తతలకు దారితీసింది. మాజీ మంత్రి జోగు రామన్నతో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఎంపీ నగేశ్ ఇంటి ముందు బైఠాయించారు. పోలీసులు బీఆర్ఎస్ నాయకులను అక్కడి నుంచి తొలగించే ప్రయత్నం చేయడంతో ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగింది. ఆందోళనకు దిగిన మాజీ మంత్రి తోపాటు బీఆర్ఎస్ నాయకులు పోలీసులు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ.. సీసీఐ తేమ పేరిట పత్తి కొనుగోళ్లను నిరాకరిస్తూ రైతులకు అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. తేమతో సంబంధం లేకుండా సీసీఐ పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే వర్షాలకు కారణంగా రైతులు పత్తి పంటను నష్టపోగా సీసీఐ పరిమితులు విధించడం సరికాదని అన్నారు. ఎకరాకు 7 క్వింటాళ్ల కాకుండా 12 క్వింటాళ్లు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న పత్తికి సుంకం తగ్గించి కేంద్ర ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని తీవ్రంగా ఖండించారు.రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఆందోళన కొనసాగిస్తామని తెలిపారు

# హైదరాబాద్ మెట్రో కీలక నిర్ణయం

**హైదరాబాద్ :** ప్రయాణికులకు భద్రత కోసం హైదరాబాద్ మెట్రో రైల్ కార్పొరేషన్.. అనేక చర్యలు చేపడుతోంది. నిత్యం ఆఫీసులు, స్కూళ్లు, కాలేజీలు, ఇతర పనుల కోసం మెట్రోలో ప్రయాణి ంచేవారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ఈ నేపథ్యంలోనే రద్దీ సమయాల్లో మెట్రో స్టేషన్లు.. ప్రయాణికులతో కిక్కిరిస పోతున్నాయి. నిత్యం మెట్రో రైళ్లలో లక్షలాది మంది ప్రయాణి స్తున్నారు. దీంతో కాలు పెట్టడానికి కూడా వీలు లేకుండా స్టేషన్లు, ప్లాట్‌ఫామ్‌లు నిండిపోతున్నాయి. దీంతో ప్రయాణి కులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా మెట్రో అధికారులు చూస్తున్నారు.ఇక మెట్రో రైలు వచ్చే సమయంలో ప్లాట్‌ఫామ్‌పైకి వస్తున్న ప్రయాణికుల మధ్య తోపులాటలు చోటు చేసుకుం టుండటంతో.. వారు రైలు పట్టాలపై పడే ప్రమాదం ఉంది. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా మెట్రో అధికారులు ముందు గానే అలర్ట్ అవుతున్నారు. మెట్రో ప్లాట్‌ఫామ్‌లపై స్టీల్ గ్రిల్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. మెట్రో రైలు డోర్ల వద్ద కాకుండా కోచ్‌ల పొడవునా.. ప్లాట్‌ఫామ్‌పై ఈ ఉక్కు కంచెను ఏర్పాటు చేయనున్నారు.మొదట కొన్ని స్టేషన్లలో ఈ స్టీల్ గ్రిల్స్‌ను ఏర్పాటు చేసి.. అవి ఏ రకంగా పనిచేస్తున్నాయో చూసి.. ఆ తర్వాత క్రమంగా మిగిలిన స్టేషన్లకు విస్తరించాలని భావిస్తున్నారు. వచ్చే రెండున్నర సంవత్సరాల్లో నగరవ్యాప్తంగా అన్ని స్టేషన్లలోనూ ఈ స్టీల్ గ్రిల్స్ తీసుకురావాలని యోచిస్తున్నారు. అయితే ఈ స్టీల్ గ్రిల్స్ ఏర్పాటు చేయడం పట్ల ప్రయాణికులు, నెటిజన్ల నుంచి భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. మెట్రో రైలు వద్ద గ్రిల్స్ ఏర్పాటు చేయడం వల్ల.. తోపులాటలు జరిగినా ప్రయాణికులు పట్టాలపై పడి ప్రాణాలు కోల్పోవడం, గాయాల పాలు కాకుండా ఉంటుందని కొందరు పేర్కొంటున్నారు.ఇలా చేయడం వల్ల చాలా ప్రమాదాలను ముందుగానే నివారించవచ్చని చెబుతున్నారు. అయితే ఇవి ఇప్పటికే ఏర్పాటు చేయాల్సిందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. అయినప్పటికీ మొత్తమే ఏర్పాటు చేయకపోవడం కన్నా ఆలస్యంగానైనా ఏర్పాటు చేస్తున్నందుకు సంతోషం అంటూ చెబుతున్నారు.



# మంత్రివర్గం మొత్తం దిగిజూబ్లీహిల్స్‌ను రణరంగంగా మార్చేశారు

**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అభ్యర్థి బెదిరింపులకు పాల్పడుతున్నాడని బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి మద్దతుతోనే ఆయన బెదిరింపులకు దిగుతున్నారని మండిపడ్డారు. ఈ బెదిరింపులు దేనికి సంకేతమని ఆయన ప్రశ్నించారు.హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బాల్క సుమన్ మీడియాతో మాట్లాడుతూ.. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో శాంతి భద్రతలు క్షీణించాయని విమర్శించారు. పట్టపగలే హత్యలు, దోపిడీలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో హైదరాబాద్‌లో చిన్న అవాంఛనీయ ఘటన జరగలేదని తెలిపారు. హైదరాబాద్‌లో బతుకుతున్న ప్రతి ఒక్కరూ హైదరాబాదీయులే అని.. వాళ్ల కాలికి ముళ్లు గుచ్చుకుంటే. నా పంటితో తీస్తానని కేసీఆర్ సీఎం హోదాలో అన్నారని గుర్తుచేశారు. శాంతి భద్రతలు కఠినంగా అమలుచేశారని తెలిపారు. దీనివల్ల హైదరాబాద్‌కు పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఐటీ రంగం విస్తరించిందని అన్నారు. కేసీఆర్ పాలనలో పారిశ్రామిక రంగం, రియల్ ఎస్టేట్ రంగం పెరిగిందని తెలిపారు. కేసీఆర్ పాలనలో పెట్టుబడులకు తెలంగాణ గేట్‌వే ఆఫ్ ఇండియాగా ఉంటే.. కాంగ్రెస్ పాలనలో హైదరాబాద్ గన్ కల్చర్‌కు అడ్డగా మారిందని బాల్క సుమన్ విమర్శించారు.జూబ్లీహిల్స్ అనేది సంగమం లాంటి నియోజకవర్గమని బాల్క సుమన్ అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ప్రవర్తన ఎలా ఉందో ఆలోచించుకోవాలని సూచించారు. కేసీఆర్ నాయకత్వంలో హైదరా బాద్ వేగంగా అభివృద్ధి చెందిందని తెలిపారు. హైదరాబాద్ ప్రగతి తెలంగాణ పురోగతికి దోహదపడిందని అన్నారు. హైదరరాబాద్‌లో ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేసినందుకు .. 2018లో అత్యధిక సీట్లు వచ్చాయని తెలిపారు. రెండు సందర్భాల్లో జీహెచ్ఎంసీ ఎన్నికల్లో మేయర్, డిప్యూటీ మేయర్ బీఆర్ఎస్ కైవసం చేసుకుందని అన్నారు.కాంగ్రెస్ పాలనలో తిరోగమన దిశగా కొనసాగుతోందని బాల్క సుమన్ విమర్శించారు. వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదని అన్నారు. అకాల వర్షాలతో రైతులు ఇబ్బందులు పడుతుంటే మంత్రి, ఎమ్మెల్యేలు నియోజకవర్గాల్లో తిరగడం లేదని మండిపడ్డారు.ఆరు గ్యారంటీలు అన్నారని.. ఒక్క గ్యారంటీ కూడా అమలుకు నోచుకోలేదని తెలిపారు. రైతు డిక్లరేషన్ అన్నారని..లాఠీచార్జ్ చేశారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి పాలనను గాలికి వదిలేశారని విమర్శించారు. మంత్రివర్గం మొత్తం జూబ్లీహిల్స్‌లో దిగారని.. జూబ్లీహిల్స్‌ను రణరంగంగా మార్చేశారని అన్నారు. ఆడబిడ్డ కన్నీళ్లపై డ్రామా అని మంత్రులు మాట్లాడుతున్నారని.. గోపీనాథ్ కూతుళ్లు ప్రచారం చేస్తే వాళ్లపై కేసులు పెడుతున్నారని మండిపడ్డారు.




# ఛత్తీస్‌గఢ్ - తెలంగాణ సరిహద్దుల్లో భారీ ఎన్‌కౌంటర్

**ఛత్తీస్‌గఢ్ - తెలంగాణ:** సరిహద్దు బీజాపూర్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు చనిపోయినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం తాళ్లగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్నారం, మారిమల్ల అడవుల్లో భద్రతా దళాలు సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. ఆ ప్రాంతంలోని మావోయిస్టులను భద్రతా దళాలు చుట్టుముట్టినట్లు సమాచారం.ఈ నేపథ్యంలోనే భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎదురు కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు హతమైనట్లు సమాచారం. భద్రతా దళాలు సంఘటనా స్థలంనుంచి పెద్ద సంఖ్యలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాయి. ఇంకా అదే ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. అయితే, మావోయిస్టుల మృతిపై పోలీసులు ఎలాంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు.



# సాగర హారతితో చక్కటి సాంప్రదాయానికి శ్రీకారం



**కృష్ణా జిల్లా, నవంబర్ 5:** కార్తీక పౌర్ణమి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా భక్తులు నదీ స్నానాలు చేసి శివయ్యను దర్శించుకుంట ున్నారు. మహిళలు దీపాలకు వెలిగించి నదిలో వదులుతూ నదీ పూజలు చేస్తున్నారు. రాష్ట్రంలోని శివాలయాలు అన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. హర హర మహాదేవ శంభో శంకర అంటూ ఆ దేవదేవుడిని స్మరించుకుంటు న్నారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా మంగిన పూడి బీచ్‌లో భక్తులు సముద్ర స్నానాలు చేస్తున్నారు. సాగర సుప్రభాత హారతితో మంత్రి కొల్లు రవీంద్ర సముద్ర స్నానాలను ప్రారంభించారు. ప్రముఖ వేదపండితులు విష్ణుభొట్ల సూర్యనారాయణ శర్మ ఘనాపాటి ఆధ్వర్యంలో సముద్రునికి ప్రత్యేక పూజలు చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులతో కలిసి మంత్రి కొల్లు రవీంద్ర పవిత్ర సముద్ర స్నానం ఆచరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... సముద్ర స్నానాలకు విస్తృత ఏర్పాట్లు చేశామన్నారు. లక్ష మంది పైబడి భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామని తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. సాగర హారతితో ఓ చక్కటి సాంప్రదాయానికి శ్రీకారం చుట్టామన్నారు. తీర ప్రాంతంలో పర్యాటక అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని అన్నారు. మంగినపూడి బీచ్‌ను పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# నో పోలీస్, నో పార్టీ ఓన్లీ పబ్లిక్ ఎమ్మెల్యే ఒంటరి పర్యటన



**కృష్ణా, నవంబర్ 5:** ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పెనమలూరు నియోజ కవర్గంలో ఒంటరిగా పర్యటన చేపట్టారు. సమ స్యలను ఒక్కరోజులో పరిష్కరించలేనని తనకున్న సమయంలో పరిష్కారం చూపుతానని ఎమ్మెల్యే చెబుతు న్నారు. నో పోలీస్ . నో పార్టీ ఓన్లీ పబ్లిక్ అంటూ ఎమ్మెల్యే ఒక్కరే పర్యటన సాగించారు. (బుధవారం) కంకిపాడులో బుల్లెట్‌పై పర్యటిం చిన ఎమ్మెల్యే.. ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ఈ క్రమంలో గ్రామంలో ప్రధానంగా రోడ్, డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలని బోడె ప్రసాద్‌కు ప్రజలు విజ్ఞప్తి చేశారు. అలాగే గత ప్రభుత్వం పెన్షన్ ఆపేసిందంటూ ఒకరిద్దరు ఫిర్యాదు చేశారు. ప్రజల సమస్యలు విన్న బోడె ప్రసాద్... అన్ని సమస్యలు ఒక్కసారి పరిష్కరించటం సాధ్యం కాదని స్పష్టం చేశారు. తనకు ఉన్న సమయంలో సమస్యలు అన్నీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికే మండల కేంద్రమైన కంకిపాడులో రూ. 2 కోట్లతో అభివృద్ధి చేశామని తెలిపారు. ప్రధాన రహదారికి ఇరువైపుల డ్రైన్ నిర్మాణంతో పాటు ప్రణాళిక బద్ధంగా గ్రామాభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చామని తెలిపారు. పలువురు స్థానికులు తనతో మాట్లాడారని... ఎమ్మెల్యే రావడం తమకు ఆనందంగా ఉందన్నారని తెలిపారు. గత ఐదేళ్లు వైసీపీ ఏమి చేయలేదని తమను మోసం చేసిందని వాపోయారని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు చెప్పకుండానే ఎమ్మెల్యే ఈ పర్యటన చేశారు. పార్టీ నాయకులు ఉంటే ప్రజలు తమ సమస్యలు చెప్పుకునేందుకు వీలు పడదని... అందుకే ఈ ఒంటరి పర్యటన అని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ చెప్పుకొచ్చారు.

# ఏపీ వ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో ఏసీబీ సోదాలు




**అమరావతి, నవంబర్ 5:** ఏపీ వ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లోఏసీబీ సోదాలు చేపట్టింది. మొత్తం 120 చోట్ల ఏసీబీ తనిఖీలు కొనసాగుతున్నాయి. ఎన్టీఆర్ జిల్లా, కోనసీమ, ఏలూరు, ప్రకాశం, విశాఖ, నెల్లూరు, శ్రీసత్యసాయి జిల్లా, అన్నమయ్య జిల్లాల్లో ఏకకాలంలో రైడ్స్ జరుగుతున్నాయి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఏసీబీ అధికారులు ఈ మేరకు సోదాలు చేపట్టారు. రిజిస్ట్రేషన్ పత్రాలు, రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు.. అనుమానాస్పదంగా ఉన్న ఫైళ్లను స్వాధీనం చేసుకున్నారు. ప్రకాశం జిల్లాలోని ఒంగోలు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఏసీబీ అధికారులు రావడం చూసిన కొంత మంది సిబ్బంది.. తమ తమ జేబుల్లో ఉన్న నగదు బయటకు విసిరేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదాలు చేస్తున్నారు. విశాఖపట్నంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయాలపై ఏసీబీ ఆకస్మిక తనిఖీలు చేపట్టింది. మధురవాడ, భోగాపురం, టర్నర్ చౌల్ట్రీతో పాటు సబ్ రిజిస్టర్ కార్యాలయాలపై ఏసీబీ సోదాలు చేస్తోంది. ఉన్నతాధికారుల నుంచి వచ్చిన ఆదేశాల మేరకే ఈ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. శ్రీ సత్యసాయి జిల్లాలోని చిలుమత్తూరు సబ్ రిజిస్టర్ కార్యాలయంపై ఏసీబీ అధికారులు రైడ్స్ చేశారు. ఇటీవల కాలంలో సబ్ రిజిస్టర్‌పై పలు ఫిర్యాదులు వెళ్లడంతో ఏసీబీ రంగంలోకి దిగింది. కార్యాలయం తలుపులు మూసివేసి మరీ ఏసీబీ అధికారులు విచారణ జరుపుతున్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు నిర్వహించింది. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో డాక్యుమెంట్స్ ఏసీబీ డీఎస్పీ బీవీ రావు తనిఖీ చేస్తున్నారు.

# కార్తీక పౌర్ణమి సందర్భంగా తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ

**అమరావతి :** కార్తీక పౌర్ణమి సందర్భంగా తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. గోవిందుడిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు 18 కంపార్టుమెంట్లలో వేచిఉన్నారు. టోకెన్లు లేని భక్తులకు 18 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 67, 091 మంది దర్శించుకోగా 21,111 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల వల్ల శ్రీవారి హుండీకి రూ. 4.42 కోట్లు ఆదాయం ఎస్వీ గోశాలను పరిశీలించిన టీటీడీ ఈవోపరిశీలించారు. గోశాల నిర్వహణ, గోవులకు అందుతున్న దాణా, వసతి, వైద్యం, తాగునీరు, పరిశుభ్రత తదితర అంశాలను ఇన్‌చార్జి డైరెక్టర్ డి. పణికుమార్ నాయుడు వివరించారు. దాదాపు 500 గోవులకు ఆధునిక వసతులతో నిర్మిస్తున్న సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ భవనాన్ని, గోశాలలో గోవులు, పేయ దూడలు ఉంటున్న షెడ్లను పరిశీలించారు. గోశాలలో పశువుల సంఖ్య, దాణా మిక్సింగ్ ప్లాంటు, అగరబత్తిల యూనిట్ వంటి ఈవో పరిశీలించారు. గోశాల, అగరబత్తిల యూనిట్ లోని సిబ్బందితో ఈవో మాట్లాడారు.

# ధాన్యం కొనుగోలు డబ్బులు 24 గంటల్లోనే



**అమరావతి, నవంబర్ 5:** కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమైన సంస్కరణ చేశామని.. రాష్ట్ర పౌరసరఫరాల శాఖలో రైతులను ఆదుకోవాలని నిర్ణయించామని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. అనేక సందర్భాల్లో ఏ విధంగా దళారులను ప్రోత్సహించినా పరిస్థితులను మార్చేందుకు కృషి చేశామన్నారు. రైతులతో మాట్లాడి ఈ పరిస్థితుల్లో మార్పులు తెచ్చేందుకు ప్రయత్నించామని చెప్పారు. తేమ శాతంలో పారదర్శకత లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడేవారన్నారు. ఈసారి ఖరీఫ్ మాసానికి 51 లక్షల మెట్రిక్ టన్నులు కొనేందుకు సిద్ధం అయ్యామని తెలిపారు. అంటే రూ.12,200 కోట్లు విలువైన ధాన్యం కొనుగోలుకు సిద్ధం అయినట్లు చెప్పారు. స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్‌ను.. 6 కోట్ల గోతాలను కూడా సిద్ధం చేసినట్లు తెలిపారు. కొన్ని సందర్భాలలో 6 నెలలు నుంచి 9 నెలలు వరకు బకాయిలు ఇవ్వలేదని గుర్తుచేశారు. రూ.1670 కోట్ల బకాయిలు గత ప్రభుత్వం వదిలి వెళ్ళిందన్నారు. 87 శాతం ధాన్యం కొనుగోలు డబ్బులు 48 గంటల్లో ఇచ్చామని తెలిపారు. ఈ సారి 24 గంటల్లోనే పేమెంట్ చేసేలా ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఉదయాన్నే 12, 2, 4, 7 గంటలకు ధాన్యం అమ్మినా రోజు వారికి పేమెంట్ చేస్తున్నామని.. అంటే కేవలం 2 గంటల్లోనే డబ్బు చెల్లిస్తామన్నారు. సెలవు రోజుల్లో మాత్రం తదుపరి రోజు చెల్లిస్తామని మంత్రి చెప్పారు. మాయిశ్చర్ రీడింగ్ వి బ్లూ టూత్ ద్వారా లెక్కించేలా చర్యలు తీసుకుంటామన్నారు. వాట్సప్ ద్వారా ధాన్యం కొనుగోలుకు అవకాశం ఇస్తున్నామని... ఈ సీజన్‌లో రైతులు ఇప్పటికే ఈ సౌలభ్యాన్ని వాడుతున్నారని తెలిపారు. నవంబర్‌లో 11 లక్షలు, డిసెంబర్‌లో 25లక్షలు, జనవరిలో 8 లక్షలు, ఫిబ్రవరిలో 3 లక్షలు, మార్చిలో మరో 4 లక్షలు మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు సిద్ధం అవుతున్నట్లు వెల్లడించారు. జనవరి నుంచి జిల్లా హెడ్ క్వార్టర్‌లలో గోధుమ కేజీ 18 రూపాయలకు అందించాలని చూస్తున్నట్లు తెలిపారు. దీపం 2 పథకం విషయంలో నవంబర్ 30 వరకు 3వ విడత కొనసాగుతుందని స్పష్టం చేశారు. మొంథా తుఫాను బాధితులకు పౌరసరఫరాల శాఖ నిత్యావసరాలు అందించిందన్నారు. ఇప్పటికే స్మార్ట్ కార్డ్‌లు 92 శాతం పంపిణీ పూర్తి అయిందని అన్నారు. నెలాఖరున మిగిలిన కార్డులు వెనక్కి తీసుకుని... మనమిత్ర యాప్ ద్వారా కోరిన వారికి పరిశీలించి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కౌలు రైతులకు 50 వేలు టారపాలిన్‌లు ఉచితంగా అందిస్తామని మంత్రి అన్నారు. చాలా జిల్లాల్లో ఈ క్రాప్ పూర్తి అయిందని.. అసలు గతంలో వారు ఎంతమంది దగ్గర నుంచి కొనుగోలు చేశారో ఆ పార్టీ నేత చెప్పాలని డిమాండ్ చేశారు. 39 లక్షల 51 వేల ఎకరాలు ధాన్యం కొనుగోలు ఈ క్రాప్ కింద నమోదు అయినట్లు తెలిపారు. 85 లక్షల మెట్రిక్ టన్నులు క్రాప్ వస్తుందని భావిస్తున్నామన్నారు. పంట నష్టం నమోదు చేసి అందించినప్పుడు ధాన్యం కొనుగోలు చేయరని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నూటికి నూరు శాతం ఈ క్రాప్‌లో నమోదు అయిన ధాన్యాన్ని కొనుగోలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. ఈ కేవైసీ చేయగా, నేషనల్ డెత్ రికార్డులో వివరాలు నమోదు చేయగానే డూప్లికేట్‌లు పోయాయన్నారు. తమవి కాని ఆస్తులు రేషన్ కార్డు జారీలో చూపిస్తున్న మాట నిజమే అని అదంతా లెగసీ వల్ల వచ్చిందని.. దీనిపై ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. కందిపప్పు విషయంలో ప్రైస్ ఇంటర్వెన్షన్ అవసరం లేదని భావిస్తున్నామన్నారు. గోధుమ 1 కేజీ కుటుంబానికి ఇచ్చే ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పీడీఎస్ రైస్ విషయంలో 5 నిముషాల్లో నిర్ధారణ చేసి సీజ్ చేసే అవకాశం ఉంటుందన్నారు.

# అలా వెళ్లిన ఏకైక నాయకుడు జగన్



**విజయవాడ, నవంబర్ 5:** మాజీ సీఎం వైఎస్ జగన్‌పై టీడీపీ నేత బుద్దా వెంకన్న తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. రైతుల పరామర్శ పేరుతో వారిపైనే జగన్ దండయాత్రలాగా వెళ్లారంటూ మండిపడ్డారు. రైతులపై ప్రేమ ఉంటే కట్ట మీద పొలాలు ఉన్న ప్రాంతంలో జగన్ పర్యటించాలని డిమాండ్ చేశారు. రైతులు ఓట్లు వేయలేదనే అక్కసుతోనే ప్రధాన మార్గంలో వెళ్లారని ఆరోపించారు. రైతుల కోసం వెళ్లిన జగన్‌కు మందీ మార్బలం ఎందుకు అని ప్రశ్నించారు. సీఎం చంద్రబాబుకు వార్నింగ్ ఇచ్చే అర్హత, స్థాయి జగన్‌కు ఉందా అని మండిపడ్డారురైతులపై కక్ష.'అసలు వ్యవసాయం గురించి నీకేం తెలుసు. నీ తాతది గ్రానైట్, నీ తండ్రి ఫ్యాక్షన్, వ్యాపారం, నీది దగా వ్యాపారం. అసలు జగన్‌కు స్క్రిప్ట్ ఇచ్చేది ఎవరో. చదివి చెప్పడం కూడా జగన్‌కు చేత కావడంలేదు. ఫసల్ బీమా కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి చెల్లిస్తున్నాయి. అసలు నువ్వు ముఖ్యమంత్రిగా ఏమీ తెలియకుండా ఐదేళ్లు ఉన్నావా. నీకు ఓట్లు వేయకపోతే రైతుల మీద కక్ష కడతావా' అంటూ ఫైర్ అయ్యారు. ఆనందంతోనే వెళ్లారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు రైతుల వద్దకు వెళ్లి పరామర్శ చేశారని చెప్పిన బుద్దా వెంకన్న.. జగన్ రైతుల వద్దకు పరామర్శకు వెళ్లి పూలు వేయించుకుంటారా అంటూ మండిప డ్డారు. ఎవరైనా చనిపోయిన వారి దగ్గరకు వెళ్లి కూడా ఇలాగే పూలు విసిరేయించుకుంటారంటూ విరుచుకుపడ్డారు. జగన్ పర్యటన ఆనందంతో వెళ్లినట్లుగా ఉంది కానీ.. పరామర్శకు వెళ్లినట్లు లేదంటూ వ్యాఖ్యలు చేశారు. వంద కార్లు, బైక్‌లు, జెండాలు, పెయిడ్ ఆర్టిస్ట్‌లతో పరామర్శకు వెళ్లిక ఏకైక నాయ ుడు జగన్ అంటూ ఎద్దేవా చేశారు. ఆ మాత్రం తెలీదా. జగన్.. రైతుల మీదకు దండయాత్రకు వెళ్లారని అన్నారు. ఓడించారనే అక్కసుతో హేళనగా చూసేందుకు వెళ్లారంటూ మండిపడ్డారు. తుఫాను సమయంలో అసలు జగన్ ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. చంద్రబాబు పవన్ కళ్యాణ్, లోకేష్ రాత్రింబవళ్లు ప్రజల కోసం పని చేశారని తెలిపారు. ప్రకృతి విపత్తులను ఆపగలమా... నష్టం తగ్గిస్తామా అని ప్రశ్నించారు. ఆ మాత్రం జగన్ తెలియదా అని ఫైర్ అయ్యారు. వరదల సమయంలో కోటి ఇస్తా అన్నారని.... ఎవరికి ఇచ్చారంటూ జగన్‌ను నిలదీశారు. దేశంలో అత్యధిక సంపన్నుడినని స్వయంగా జగనే అఫిడవిట్‌లో చెప్పారన్నారు. జగన్‌కు పేదలు అన్నా, రైతులు అన్నా చులకన భావమని అన్నారు. రైతులకు మేలు చేయాలని జగన్‌కు నిజంగా ఉంటే తుఫాను తగ్గిన సమయంలో వెళ్లేవారన్నారు. చంద్రబాబు తుఫాను హెచ్చరికల నుంచే అందరినీ అప్రమత్తం చేశారని.. నేతలను, అధికారులను క్షేత్ర స్థాయిలో పరుగెత్తించారని తెలిపారు. జగన్ విధ్వంసకర పాలన అందించారు కాబట్టే ప్రజలు ఇంట్లోకూర్చో పెట్టారని దుయ్యబట్టారు. చంద్రబాబు పడి లేచిన కెరటమని.. అలాంటి ఆయనకు జగన్ వార్నింగ్ ఇస్తారా అంటూ టీడీపీ నేత మండిపడ్డారు.

# భారీ పెట్టుబడులు, ఒప్పందాలకు విశాఖ వేదిక



**విశాఖపట్నం, నవంబరు5 :** ఉద్యోగాల కల్పనకు కూటమి ప్రభుతం ప్రత్యేక చర్యలు చేపట్టిందని విశాఖపట్నం ఇన్‌చార్జి మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామివ్యాఖ్యానించారు. ఎన్నికల మేనిఫెస్టోలో తాము ఇచ్చిన 20 లక్షల ఉద్యోగాలని కల్పించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు చర్యలు చేపడుతున్నారని పేర్కొన్నారు. విశాఖపట్నంలో సాంకేతిక రంగంలో పెట్టుబడులకు ప్రోత్సాహం కల్పిస్తున్నామని స్పష్టం చేశారు మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి. ఆర్థిక కేంద్రంగా వైజాగ్ అభివృద్ధి చెందుతుందని ఉద్ఘాటించారు. బుధవారం ఏయూ ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్‌లో విశాఖలో ఈ నెల 14,15వ తేదీల్లో జరిగే పార్టనర్‌షిప్ సమ్మిట్ ఏర్పాట్లను మంత్రి డీబీవీ స్వామి పరిశీ లించారు. మంత్రి వెంట ఎమ్మెల్యేలు, వెలగపూడి, వంశీకృష్ణ శ్రీనివాస్, విష్ణు కుమార్ రాజు, జిల్లా కలెక్టర్ అధి కారులు ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి మాట్లాడారు. ఈ నెల 14,15వ తేదీల్లో ప్రతిష్టాత్మకంగా విశాఖపట్నంలో పార్టనర్‌షిప్ సమ్మిట్ జరుగుతుందని వివరించారు. ఈ భాగస్వామ్య సదస్సుకు ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు చేస్తోందని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రులు, కేంద్రమంత్రులతో సహా 20 దేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి. ఈ పార్టనర్‌షిప్ సమ్మిట్ ద్వారా 9.8 లక్షల కోట్ల పెట్టుబడుల ఆహ్వానానికి అవకాశాలు ఉన్నాయని వివరించారు. భారీ పెట్టుబడులు, ఒప్పందాలకు విశాఖ వేదిక కాబోతోందని ఉద్ఘాటించారు. ఈ పార్టనర్‌షిప్ సమ్మిట్ ద్వారా సుమారు 410 ఒప్పందాలు జరుగుతాయని వెల్లడించారు. అలాగే, 7.5 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా తమ ప్రభుత్వం ముందుకెళ్తుందని నొక్కిచెప్పారు. భాగస్వామ్య సదస్సు సందర్భంగా ఒప్పందాలు, పరిశ్రమలకు శంకుస్థాపనలు కూడా జరుగుతాయని మంత్రి డోలా బాల వీరంజనేయ స్వామి పేర్కొన్నారు. డయాలసిస్ మిషన్లని ప్రారంభించిన మంత్రి డీబీవీ స్వామి. మరోవైపు. .విశాఖపట్నం కేజీహెచ్ ఆస్పత్రి నెఫ్రాలజీ విభాగంలో 9 హిమో డయాలసిస్ మిషన్లను మంత్రి డోలా బాల వీరంజనేయ స్వామి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే లు వంశీకృష్ణ శ్రీనివాస్, విష్ణుకుమార్ రాజు, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, కేజీహెచ్ వైద్యులు పాల్గొన్నారు. సీఎస్ఆర్‌లో భాగంగా ఎన్‌టీపీసీ రూ.2 కోట్ల వ్యయంతో 9 హిమో డయాలసిస్‌లని సమకూర్చింది. నెఫ్రాలజీ విభాగానికి 9 హిమో డయాలసిస్ మిషన్లను సమకూర్చిన ఎన్‌టీపీసీకి మంత్రి డీబీవీ స్వామి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం వైద్యానికి పెద్ద పీట వేస్తోందని ఉద్ఘాటించారు. ప్రభుత్వ ఆస్పత్రులను తాము బలోపేతం చేస్తున్నామని నొక్కిచెప్పారు. సంజీవిని పేరుతో హెల్త్ రికార్డులను డిజిటలైజేషన్ చేస్తున్నామని వివరించారు. పైలట్ ప్రాజెక్టు కింద కుప్పంలో సంజీవిని ప్రాజెక్టును ప్రారంభించామని వెల్లడించారు. కేజీహెచ్‌లో నెఫ్రాలజీ విభాగం ఉత్తమ సేవలను మంత్రి డోల బాలా వీరాంజనేయ స్వామి ప్రశంసించారు.

# జిల్లాల పునర్ వ్యవస్థీకరణపై ఏపీ ప్రభుత్వం స్పెషల్ ఫోకస్



**అమరావతి, నవంబరు5 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్ వ్యవస్థీకరణ పై స్పెషల్ ఫోకస్ పెట్టింది. ఇందులో భాగంగానే ఏపీ మంత్రి అనగాని సత్యప్రసాద్ నేతృత్వంలో అమరావతి సచివా లయంలో జిల్లాల పునర్ వ్యవస్థీకరణపై మంత్రుల బృందం(బుధవారం) సమావేశమైంది. ఈ భేటీకి మంత్రులు అనగాని సత్యప్రసాద్, నాదెండ్ల మనోహర్, నిమ్మల రామానాయుడు, బీసీ జనార్దన్ రెడ్డి, వంగలపూడి అనిత పాల్గొన్నారు. వర్చువల్‌గా మంత్రి నారాయణ, సత్య కుమార్ యాదవ్ ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై మంత్రులు చర్చిస్తున్నారు. ఈ నేపథ్యంలో గత జగన్ ప్రభుత్వ హయాంలో అశాస్త్రీయంగా జరిగిన జిల్లాల విభజనను సరిదిద్దడంపై మంత్రులు మాట్లాడుతున్నారు. జిల్లాల విభజన వల్ల ఉన్న ఇబ్బందులను తీరుస్తామని ఎన్నికల సందర్భంగా చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీ మేరకు జీవోఎం ఏర్పాటు చేసి కార్యాచరణ చేపట్టారు. ఇప్పటికే జీఎంవో ప్రాథమికంగా ఇచ్చిన నివేదికపై కొన్ని మార్గదర్శకాలు సీఎం చంద్రబాబు ఇచ్చిన విషయం తెలిసిందే. మండలాలు, పంచాతీయలు విభజన చేయకుండా నియోజకవర్గమంతా ఒకే డివిజన్‌లో ఉండాలని ఇప్పటికే జీఎంవో నిర్ణయించింది. మంత్రుల బృందం సమావేశమై తుది నివేదికను రూపొందించి సీఎం చంద్రబాబుకు మంత్రివర్గ ఉప సంఘం అందజేయనుంది. కేంద్ర ప్రభుత్వం చేయబోయే జనగణనకు ముందే నివేదిక ఇచ్చేందుకు జీవోఎం ప్రయత్నిస్తోంది. ఈ నెల 10వ తేదీన జరిగే కేబినెట్ సమావేశంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణపై కీలక చర్చలు జరిపి మంత్రివర్గ ఉప సంఘం సిఫారసులకు ఆమోదం తెలిపే అవకాశాలు ఉన్నాయి.

# చంద్రబాబు ఎప్పుడు సీఎం అయినా తొక్కిసలాట జరుగుతూనే ఉంటాయి




ఏపీలో కూటమి ప్రభుత్వానికి బాధ్యత లేకుండా వ్యవహరిస్తుందని వైసీపీ నాయకుడు, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ఆరోపించారు. ముఖ్యంగా చంద్రబాబుఎప్పుడు ముఖ్యమంత్రి అయినా కాశీబుగ్గ ఆలయం వద్ద జరిగిన తొక్కిసలాంటి ఘటనలు జరుగుతూనే ఉంటాయని విమర్శించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాశీబుగ్గ వేంకటేశ్వస్వామి ఆలయంలో తొక్కిసలాట జరిగి 9 మంది మృతి చెందితే ఆలయం ప్రైవేట్ ఆలయమని పేర్కొనడం బాధ్యతా రాహిత్యానికి నిదర్శనమని అన్నారు. ఎక్కువ మంది భక్తులు వస్తారని ప్రభుత్వానికి అంచనా లేదా అని ప్రశ్నించారు. తిరుపతి, సింహాచలం ఘటన నుంచి ప్రభుత్వం ఏం నేర్చుకుందని, ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వ పాలన వల్ల ప్రజల జీవన ప్రమాణాలు తగ్గిపోతున్నాయని విమర్శించారు. ప్రకృతి విపత్తు జరిగినప్పుడు ప్రభుత్వ విధానం బాధాకరంగా ఉందని వెల్లడించారు. తుపాను పంట నష్టంపై ప్రభుత్వానికి స్పష్టత లేదని విమర్శించారు. వైఎస్ జగన్ పాలనలో రైతులను అన్ని విధాలుగా ఆదుకున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వమే రైతులకు బీమా చెల్లించి పంట నష్ట పరిహారాన్ని అందజేసిందని గుర్తు చేశారు. ఇటీవల మొంథా తుపాను వల్ల అన్ని రకాల పంటల రైతులు తీవ్రంగా నష్టపోయారని, ఇప్పటివరకు ప్రభుత్వం నష్టపరిహారం ప్రకటించకపోవడం దురదృష్టకరమని ఆరోపించారు. లక్షలాధి కోట్లను అప్పులు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం రైతుల బీమాను ఎందుకు కట్టడం లేదని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందినప్పుడు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ ప్రతిపక్షాలపై నెపాన్ని వేస్తున్నారని మండిపడ్డారు.

# హరియాణాలో ఓటు చోరీ అవాస్తవం- రాహుల్ నాయకుడిగా ఉన్నంత కాలం కాంగ్రెస్ గెలవదు



**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిదంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను బీజేపీ తిరస్కరించింది. రాహుల్ గాంధీ అర్థం లేని మాటలు మాట్లాడుతున్నారని, అవన్నీ అవాస్తవాలు అని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు అన్నారు. వారి వైఫల్యాలను దాచుకోవడానకే ఇలాంటివి తప్పుడు వాదనలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని కించపరచడానికే ఎన్నికల కమిషన్‌పై ప్రశ్నలు లేవనెత్తారని తెలిపారు. రాహుల్ నాయకుడిగా ఉన్నంత కాలం కాంగ్రెస్ గెలవదని సొంత పార్టీ నేతలే చెబుతున్నారని అన్నారు. బీజేపీ, ఈసీ కలిసి ఓట్లు చోరీకి పాల్పడ్డారంటూ రాహుల్ గాంధీ వ్యాఖ్యలు చేసిన కొద్ది గంటలకే కిరణ్‌రిజిజు ఈ విధంగా స్పందించారు.ఓటింగ్, ఓటర్లతో సమస్య ఉంటే వారు ఎన్నికల కమిషన్, తర్వాత కోర్టుకు అప్పీల్ చేయాలి. కానీ వారు అలా చేయడం లేదు. కేవలం ప్రెస్ మీటింగ్ మాత్రమే నిర్వహిస్తున్నారు. మన సంస్థలను, ప్రజాస్వామ్యాన్ని అవమానిస్తున్నారు. రాహుల్ గాంధీ తన వైఫల్యాలను దాచి పెట్టడానికే ప్రెస్ మీటింగ్ ఉద్దేశం. బిహార్?లో గురువారం పోలింగ్ ఉంది. ఇంకా హరియాణా గురించి కథలు పంచుకుంటున్నారు. బిహార్‌లో కాంగ్రెస్‌కు ఏం మిగలలేదని, హరియాణా సమస్యను లేవతనెత్తడం ద్వారా దృష్టిని మళ్లించడానికి ప్రయత్నిస్తోన్నట్లు ఉంది. ప్రతిపక్ష నాయకుడిగా ఆయన తీవ్రమైన సమస్యలపై మాట్లాడాలి. ఇలాంటి అంశాలపై సమయం వృథా చేయకూడదని నేను ఆయనకు సలహా ఇస్తానుహరియాణా ఎన్నికల్లో బ్రెజిల్‌కు చెందిన ఓ మోడల్‌కు కూడా 22 ఓట్లు ఉన్నాయంటూ చేసిన వ్యాఖ్యలపై కిరణ్ రిజిజు మండిపడ్డారు. 'రాహుల్ ఒక విదేశీ మహిళ పేరు కూడా ప్రస్తావించారు. ఎన్నికల సమయంలో ఆయన విదేశాలకు వెళతారు. పార్లమెంట్ సమావేశాల జరగుతున్న సమయంలో కూడా ఆయన కంబోడియా, థాయిలాండ్ వంటి ప్రదేశాలను రహస్యంగా సందర్శిస్తారు. ఇప్పుడు, బిహార్? ఎన్నికల సమయంలో, ఆయన కొలంబియాకు వెళ్లారు. ఇలా విదేశాలకు వెళ్లినప్పుడు, అక్కడి నుంచి కొన్ని ఆలోచనలను తీసుకొస్తారు. వాటిని తన బృందానికి ఇస్తే వారు ఈ నిరాధారమైన కథనాలను సిద్ధం చేస్తారు. అందరి సమయాన్ని వృథా చేస్తారు. ఎన్నికల సయమంలో ప్రజల మధ్య ఉండరు. తన పార్టీ ఓడిపోయిన తర్వాత మాత్రం ఏడుస్తున్నారు' అని కిరణ్ రిజిజు వ్యంగంగా మాట్లాడార.కాంగ్రెస్ గెలవదని సొంత పార్టీ నేతలే చెప్పారు : కిరణ్ రిజిజు'రాహుల్ గాంధీ అణు బాంబు పేలుతుందని అంటున్నారు. కానీ ఆయన అణు బాంబు ఎప్పుడూ ఎందుకు పేలదు? ఆయన ఏ విషయాన్ని కూడా సీరియస్‌గా తీసుకోరు. హరియాణాలో కాంగ్రెస్ గెలవదని ఎన్నికలు సమయంలో సొంత పార్టీ నాయకురాలు కుమారి సెల్జా అన్నారు. కేవలం మూడు రోజుల క్రితం, హరియాణాకు చెందిన ఒక మాజీ మంత్రి కాంగ్రెస్‌కు రాజీనామా చేసి, సొంతపార్టీనే గెలవదని ప్రటకన చేశారు. సొంత నాయకులే కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పనిచేస్తు న్నందున హరియాణా కాంగ్రెస్ అధిపతి రావు నరేంద్ర సింగ్ కూడా పార్టీ పరిధిలో సమన్వయం లేదని అన్నారు. వారు ఇలా ఎలా గెలవగలరు వారి సొంత నాయకులు తమ వల్లే ఓడిపోతున్నామని ఒప్పుకున్నప్పుడు రాహుల్ గాంధీ చేస్తున్న వ్యాఖ్యలను ఎవరు నమ్ముతారు? పదే పదే ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత కూడా వారు ఎటువంటి గుణపాఠాలు నేర్చుకోరు. చాలా మంది కాంగ్రెస్ నాయకులు మమ్మల్ని ప్రైవేట్‌గా కలిసి నిరాశను వ్యక్తం పరిచారు. రాహుల్ గాంధీ తమ నాయకుడిగా ఉన్నంత కాలం కాంగ్రెస్? గెలవలేదని అంటున్నారు' కిరణ్ రిజిజు అన్నారు.

# హరియాణాలో 25 లక్షల ఓట్లు చోరీ లేదంటే మేమే గెలిచే వాళ్లం




**న్యూఢిల్లీ:**కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. ఓట్ల చోరీ జరగకుంటే, 2024 హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ గెలిచి ఉండేదని ఆయన వ్యాఖ్యానించారు. ఆ ఎన్నిక ల్లో నకిలీ, డూప్లికేట్, బల్క్ ఓటింగ్ జరగబట్టే బీజేపీ గెలిచిందని ఆరోపించారు. గతంలో ఓట్ల చోరీకి సంబంధించి హైడ్రోజన్ బాంబు లాంటి సమాచారం తమ వద్ద ఉందని రాహుల్ చెప్పా రు. అయితే ఇప్పుడు హైడ్రోజన్ బాంబు లాంటి సమాచారంతో కూడిన డాక్యుమెంట్లను 'హెచ్' ఫైల్స్‌గా రాహుల్ అభివర్ణించారు. బీజేపీ ఓట్ల చోరీకి ఎన్నికల సంఘం సహక రిస్తోంది అనేందుకు 'హెచ్' ఫైల్స్ రుజువులుగా నిలుస్తాయని, అవి తమ చేతిలో ఉన్నాయన్నారు. 100 శాతం రుజువులతో తాను మాట్లాడుతున్నట్లు పేర్కొన్నారు. బుధవారం దిల్లీలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు"సీఈసీ, ఇద్దరు ఎన్నికల కమిషనర్లు బీజేపీతో చేతులు కలిపారు"కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ)తో పాటు ఇద్దరు కేంద్ర ఎన్నికల కమిషనర్లు బీజేపీతో చేతులు కలిపి హరియాణాలో గెలిపించారని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఆ ఎన్నికల అధికారులు ప్రధాన మంత్రి నరేంద్రమోదీతో పొత్తు పెట్టుకున్నారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్‌ను ఓడించేందుకు 'ఆపరేషన్ సర్కార్ చోరీ'ని నిర్వహించారని ఆయన మండిపడ్డారు. ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలని దేశంలోని జెన్-జీ యువతకు పిలుపునిచ్చారు. ఓట్లచోరీ ద్వారా జెన్-జీ నుంచి భవిష్యత్తును లాక్కుంటున్నారని ధ్వజమెత్తారు. ఇళ్లు లేని వాళ్లకు ఇంటి నంబరుగా జీరోను కేటాయిస్తామని దేశ ప్రజలకు సీఈసీ జ్ఞానేశ్ కుమార్ అబద్ధాలు చెబుతున్నారని, ఆ ఇళ్ల పేరుతో ఏం జరుగుతోందో ఇప్పుడు అందరికీ తెలిసిపోయిందని రాహుల్ పేర్కొన్నారు. డూప్లికేట్ ఓట్లను ఎందుకు తొలగించడం లేదని ఈసీని ఆయన ప్రశ్నించారు. ఒకవేళ వాటిని తొలగిస్తే ఎన్నికల్లో సరైన ఫలితం వస్తుందన్నారు.హరియాణాలో 25 లక్షల మంది ఫేక్ ఓటర్లే"2024 అసెంబ్లీ ఎన్నికల సమయానికి హరియాణాలో మొత్తం 2 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వారిలో 25 లక్షల మంది ఫేక్ ఓటర్లే. ఒక బ్రెజీలియన్ మోడల్ ఫొటోతో ఓట్లను రిజిస్టర్ చేయించి, చాలా ఎన్నికల బూత్‌లలో ఓట్లు వేయించారు. ఈ లెక్కన ప్రతీ 8 మంది హరియాణా ఓటర్లలో ఒకరు నకిలీ ఓటర్లే. అంటే దాదాపు 12.5 శాతం మంది నకిలీ ఓటర్లు రాష్ట్రంలో ఉన్నారు. పోస్టల్ ఓట్లు, బూత్ ఓట్ల లెక్కల్లోనూ పెద్ద తేడాలు కనిపిస్తున్నాయి. దీనిపై మా పార్టీ దగ్గర స్పష్టమైన ఆధారాలు ఉన్నాయి. యావత్ హరియాణా రాష్ట్రంలో ఓట్ల చోరీ జరిగింది. అందుకే దానికి సంబంధించిన ఆధారాలకు హెచ్-ఫైల్స్ అనే పేరు పెట్టాం. ఒకే ఒక్క ఫొటోపై 223 ఓట్లను జారీ చేశారు. బ్రెజీలియన్ మోడల్ ఫొటోతో ఓ మహిళ 10 వేర్వేరు పోలింగ్ బూత్‌లలో 22 సార్లు ఓట్లు వేసింది. ఇంతకీ ఆమె ఎవరు ? ఆమె ఓట్లు వేసిన అసెంబ్లీ స్థానంలో కాంగ్రెస్ 22వేల ఓట్ల తేడాతో ఓడిపోయింది. ఇలాంటి 25 లక్షల ఓట్లు హరియాణాలో ఉన్నాయి" అని రాహల్ గాంధీ వివరించారు.జ -తీయ స్థాయిలోనూ ఇలాగే జరిగి ఉండొచ్చు"హరియాణాలోని ఏదో ఒక్క అసెంబ్లీ నియోజకవర్గానికి ఈ ఓట్ల చోరీ ఉదంతం పరిమితం కాలేదని మాకు అనుమానం కలుగుతోంది. ఈ వ్యవహారం రాష్ట్రాల స్థాయిలో, జాతీయ స్థాయిలోనూ జరిగి ఉండొచ్చు. ఏదో అనుమానాస్పదంగా జరుగుతోందని హరియాణాలోని మా అభ్యర్థుల నుంచి 2024 అసెంబ్లీ ఎన్నికల టైంలో సమాచారం వచ్చింది. వాళ్లందరి అంచనాలు, అనుమానాలు నిజమని చివరకు తేలింది. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లోనూ మేం ఇలాంటి చేదు అనుభవాన్నే ఎదుర్కొన్నాం. అందుకే హరియాణాలో ఓట్లచోరీపై మేం పూర్తి ఫోకస్ పెట్టి యావత్ సమాచారాన్ని సేకరించాం. ఓట్లచోరీ వల్లే గెలవాల్సిన హరియాణాను మేం కోల్పోయాం" అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

# జనవరిలో గగన్‌యాన్ పరీక్ష 2035 నాటికి స్పేస్ ల్యాబ్



**న్యూఢిల్లీ :** మానవరహిత గగన్‌యాన్ ప్రాజెక్టుకు చెందిన కీలక విషయాన్ని ఇస్రోచైర్మెన్ వీ నారాయణన్ వెల్లడించారు. గగన్ యాన్ ప్రాజెక్ట్ సంబంధించిన పరీక్షను జనవరిలో నిర్వహించనున్నట్లు చెప్పారు. అంతరిక్షంలోకి మానవులను పంపాలని ఇస్రో ప్రయత్నాలు చేస్తున్న విషయం తెలిసిందే. దీని కోసం గగన్‌యాన్ ప్రాజెక్టును చేపట్టింది. అయితే స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన రాకెట్‌లో ఆస్ట్రోనాట్లను అంతరిక్షంలోకి పంపాలని ఇస్రో భావిస్తున్నది. ఈ ప్రయోగాన్ని 2027లో చేపట్టాలన్న సంకల్పంతో ఉన్నట్లు ఇస్రో చీఫ్ నారాయణన్ తెలిపారు.గగన్‌యాన్ ప్రాజెక్టులో భాగంగా అనేక పరీక్షలు జరుగుతున్నట్లు ఇస్రో చీఫ్ చెప్పారు. ఇప్పటికే ఆ మిషన్‌కు చెందిన సుమారు 8000 టెస్టులను నిర్వహించినట్లు ఆయన వెల్లడించారు. ఇవాళ ఢిల్లీలో జరిగిన ఎమర్జింగ్ సైన్స్, టెక్నాలజీ, ఇన్నోవేషన్ సదస్సులో ఆయన ఈ విషయాన్ని తెలిపారు. భూ కక్ష్యలోకి మానవులను పంపడానికి ముందు.. కనీసం మూడుసార్లు మానవరహిత పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు.భారతీయ అంతరిక్ష స్టేషన్‌కు చెందిన కీలక విషయాన్ని కూడా ఆయన వెల్లడించారు. 2028లో భారతీయ అంతరిక్ష స్టేషన్‌కు చెందిన ఫస్ట్ మాడ్యూల్‌ను లాంచ్ చేయనున్నట్లు ఇస్రో చీఫ్ చెప్పారు. మొత్తం అయిదు మాడ్యూల్స్‌ను నింగిలోకి పంపనున్నారు. ఫైవ్ మాడ్యూల్ ఆర్బిటాల్ ల్యాబ్‌ను 2035లో ఆపరేషన్‌లోకి తీసుకున్నట్లు నారాయణన్ తెలిపారు. భారతీయ స్పేస్ స్టేషన్ కనీసం 52 టన్నుల బరువు ఉండనున్నది. ముగ్గురు లేదా నలుగురు వ్యోమగాములు ఉండే రీతిలో దీన్ని నిర్మిస్తున్నారు. స్వల్ప కాలం ఆరుగురు ఉండే రీతిలో స్పేస్ స్టేషన్‌ను నిర్మించనున్నట్లు చెప్పారు.

# తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో 100 శాతం టీవీకేదే గెలుపు




**తమిళనాడు:** అధికార డీఎంకే పార్టీకి బలమైన ప్రత్యామ్నాయం టీవీకే అని ఆ పార్టీ చీఫ్ , సినీ నటుడు విజయ్ అన్నారు. వచ్చే ఏడాది తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన పోటీ డీఎంకే, టీవీకే మధ్యే ఉంటుందని తెలిపారు. ఆ పోరులో టీవీకే 100 శాతం గెలుపొందుతుందని ధీమా వ్యక్తం చేశారు. కరూర్ తొక్కిస లాట ఘటనపై ఏక సభ్య కమిషన్‌ను తొందపాటుగా నియవి ంచడాన్ని ప్రజలు ప్రశ్నిస్తున్నారని వ్యాఖ్యానించారు. మహాబలిపురంలో టీవీకే పార్టీ ప్రత్యేక జనరల్ కౌన్సిల్ మీటి ంగ్‌లో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తొక్కిసలాట జరిగిన తర్వాత పార్టీ అనేక ఇబ్బందులను ఎదుర్కొంటుందని, కానీ ఇవన్నీ తాత్కాలికమేనని చెప్పారు. వీటన్నింటిని పరిష్కరిం చుకుందామని తెలిపారు. ప్రజల రూపంలో దేవుడు, ప్రకృతి మనతో ఉన్నారని, ఇంకెవ్వరూ మనల్ని ఆపరేలని అన్నారు. తొక్కిసలాట ఘటన తనను ఎంతో కలిచి వేసిందని చెప్పారు. జనరల్ కౌన్సిల్ మీటింగ్ ప్రారంభానికి ముందు తొక్కిసలాట మృతులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. అంతకు ముందు ఈ సమావేశంలోనే 12 తీర్మానాలను పార్టీ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఇందులో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా విజయ్‌ను ఎన్నుకుంటూ చేసిన తీర్మానం కూడా ఉంది. ఎన్నికల్లో ఏ పార్టీతో పొత్తు పెట్టుకో వాలనే అంశంపై నిర్ణయాన్ని పూర్తిగా విజయ్‌కే అప్పగిస్తూ తీర్మానించింది. తమిళిగ వెట్రి కళగం పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థి గా ఆ పార్టీ అధ్యక్షుడు, నటుడు విజయ్ పేరును ప్రకటించారు. బుధవారం ఉదయం తమిళనాడరాజధాని చెన్నై లోని పార్టీ కార్యాలయంలో జరిగిన 'టీవీకే స్పెషల్ జనరల్ కౌన్సిల్ మీటింగ్ లో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు తీర్మానం కూడా చేశారు.సెప్టెంబర్ 27న టీవీకే పార్టీ అధ్యక్షుడు, సినీనటుడు విజయ్ కరూర్‌లో నిర్వహించిన ప్రచార సభ తీవ్ర విషాదాన్ని నింపింది. విజయ్ ర్యాలీలో తొక్కిసలాటలో జరిగి 41 మంది మృతి చెందగా, మరో 60 మందికిపైగా గాయపడ్డారు. మద్రాసు హైకోర్టు ఆదేశాల మేరకు ఈ ఘటనపై దర్యాప్తును తొలుత సిట్ చేపట్టింది. అయితే, దీనిని సవాల్ చేస్తూ టీవీకే సుప్రీం కోర్టును ఆశ్రయించింది.టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ సమక్షంలో ఈ సమావేశం జరిగింది. కాగా తమిళనాడులో గత కొన్ని దశాబ్దాలుగా ప్రాంతీయ పార్టీలదే హవా నడుస్తోంది. ముఖ్యంగా అధికార డీఎంకే, ప్రతిపక్ష అన్నాడీఎంకే పార్టీల మధ్యనే తరచూ అధికారం చేతులు మారుతూ వస్తున్నది. జాతీయస్థాయిలో ప్రధాన పార్టీలుగా ఉన్న బీజేపీ, కాంగ్రెస్‌లకు తమిళనాడులో పెద్ద ప్రాధాన్యం లేదు. ఈ క్రమంలో విజయ్ సొంతంగా పార్టీ పెట్టి.. అసెంబ్లీ ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. సిట్‌పై తమకు నమ్మకంలేదని, ఈ ఘటనపై దర్యాప్తునకు ఆదేశించాలని కోరింది. పిటిషన్‌పై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం దర్యాప్తు బాధ్యతను సీబీఐకి అప్పగిస్తూ మధ్యం తర ఉత్తర్వులు ఇచ్చింది.కాగా, ప్రస్తుతం ఈ కేసును దర్యాప్తు చేస్తున్న సీబీఐ అధికారులు బాధిత కుటుంబాలు, ప్రత్యక్ష సాక్షులతోపాటు స్థానికుల నుంచి వాంగ్మూలాలను సేకరిస్తున్నా రు. తాజాగా సోమవారం సీబీఐ అధికారులు తమిళగ వెట్రి కళగం ప్రధాన కార్యాలయానికి వెళ్లినట్లు తెలుస్తోంది. తొక్కిసలాట ఘటన జరిగిన సందర్భంలో పార్టీ ప్రచారానికి హాజరైన నేతలకు సంబంధించిన వివరాలు, కార్యక్రవ నికి సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్‌ను అధికా రులు స్వాధీనం చేసుకున్నట్లు టీవీకే పార్టీ నేత నిర్మల్ కుమార్ వెల్లడించారు. ఇంకా పలువురు నేతలను కూడా వారు విచారించినట్లు సమాచారం. ప్రచార సమయంలో తొక్కిసలాట కు గల కారణాలు తెలుసుకోవడానికి సీబీఐ అధికారులు అధునాతన 3లేజర్ స్కానింగ్ టెక్నాలజీని ఉపయోగిస్తున్నట్లు సంబంధిత వర్గాలు వివరించాయి. మరోవైపు ఈ ఘటనపై క్షుణ్ణంగా దర్యాప్తు జరపడానికి దాదాపు 306 మందిని విచారించనున్నామ ని, వారందరికీ సమన్లు జారీ చేశామని అధికారులు తెలిపారు.

# ఉత్తరప్రదేశ్‌లో ఘోర ప్రమాదం రైలు ఢీకొని ఆరుగురు మృతి



**ఉత్తరప్రదేశ్:** మిర్జాపూర్ చునార్ జంక్షన్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. రైల్వే పట్టాలు దాటుతున్న కొందరి ప్రయాణికులను వేగంగా వచ్చిన రైలు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆరుగురు అక్కడికక్కడే మృతిచెందగా.. పలువురికి గాయాలయ్యాయి. సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.మృతులు గంగానదిలో పవిత్ర స్నానాలు ఆచరించడానికి చోపాన్ ప్రాంతం నుంచి వారణాసికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. వారు ప్యాసింజర్ రైలులో చునార్ రైల్వేస్టేషన్‌కు చేరుకొని పట్టాలు దాటుతుండగా వారిని రైలు ఢీకొట్టినట్లు పేర్కొన్నారు. ఈ ప్రమాదంపై యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. ఎస్‌డిఆర్‌ఎఫ్, ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలను ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని అధికార యంత్రాంగాన్ని సీఎం యోగి ఆదేశించారు.

# ఓట్ల చోరీతో ప్రభుత్వ ఏర్పాటుకు ఎన్డీయే కుటిల యత్నం




**బీహార్:** బీహార్‌లో ఓట్ల చోరీకి పాల్పడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ఎన్డీయే కూటమికుటిలయత్నం చేస్తున్న దని కాంగ్రెస్ అగ్ర నాయకు రాలు, వాయనాడ్ ఎంపీప్రియాంకాగాంధీ వాద్రా అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివి జన్ పేరుతో బీహార్‌లో మహిళలు సహ 65 లక్షల మంది ఓట్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించారని విమర్శించారు. బీజేపీ పాలనతో ప్రజలు విసిగిపో యారని, అందుకే ఎన్నికల్లో ఎలాగైనా గెలిచేందుకు పూర్తిగా ఓట్ల చోరీలో మునిగిపోయిందని ప్రియాంక ఆరోపించారు. బీహార్‌లో రెండో విడత అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వెస్ట్ చంపారన్ జిల్లాలో ఆమె ఇవాళ ప్రచారం నిర్వహించారు. వాల్మీకి నగర్, చన్‌పాటియాల్లో ఏర్పాటు చేసిన బహిరంగసభల్లో ప్రసంగించారు.దేశంలో ప్రస్తుత ఎన్డీయే పాలన బ్రిటిష్ పాలనను తలపిస్తోందని ప్రియాంకాగాంధీ విమర్శించారు. ఎన్డీయే తీరు చూస్తుంటే భవిష్యత్తులో దేశంలో అసలు ఎన్నికలు జరుగుతాయో, జరుగవోనని అనుమానంగా ఉందని ఆమె చెప్పారు.

# రాహుల్ ఓట్ల రిగ్గింగ్ ఆరోపణలను తోసిపుచ్చిన ఈసీ




**హర్యానా:** ఓట్ల రిగ్గింగ్ జరిగిందని కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణ లను కేంద్ర ఎన్నికల కమిషన్ వర్గాలు తోసిపుచ్చాయి. ఓటర్ల జాబితాపై ఎలా ంటి అప్పీల్స్ దాఖలు కాలేదంటూ ఈసీ అధికారులను ఉటంకిస్తూ ప్రముఖ వార్తా సంస్థ పీటీఐ కథనం తెలిపింది. ఫేక్ ఓటర్లను నివారించాలంటే కాంగ్రెస్ బూత్ స్థాయి ఏజెంట్లు సవరణ సమయ ంలో ఎందుకు అభ్యంతరాలు లేవనెత్త లేదని ఈసీ వర్గాలు ప్రశ్నించాయి. ఓటింగ్ ప్రక్రియను పర్యవేక్షించేందుకు, అవకతవకలను గుర్తిం చడానికి రాజకీయ పార్టీలు బూత్ స్థాయి ఏజెంట్లను కూడా నియమిస్తాయని గుర్తు చేశారు.గత హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి అనుకూలంగా రిగ్గింగ్ జరిగిందని రాహుల్ గాంధీ బుధవారం విలేకరుల సమావేశంలో ఆరోపించారు. ఎన్నికల కమిషన్, బిజెపి కుట్రపూరితంగా వ్యవహరిం చాయని. హర్యానాలో 2.5 మిలియన్ల ఓట్లు చోరీకి గురయ్యాయని వ్యాఖ్యానించారు. అందులో 5.21లక్షల నకిలీ ఓటర్లు, 93,174 చెల్లని ఓటర్లు, 19.26 లక్షల బల్క్ ఓటర్లు ఉన్నారని రాహుల్ పేర్కొన్నారు. హర్యానా, ఉత్తరప్రదేశ్ రెండింటిలోనూ బీజేపీతో సంబంధం ఉన్న వేలాది మంది ఓటు వేశారని ఆరోపించారు.

# 7వ తేదీ నుంచి ఆపరేషన్‌లోకి నిసార్ ఉపగ్రహం



**న్యూఢిల్లీ:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ(ఇస్రో) చైర్మెన్ వీ నారాయణన్ కీలక అప్‌డేట్ ఇచ్చారు. అమెరికాకు చెందిన నాసాతో కలిసి సంయుక్తంగా అభివృద్ధి చేసి ప్రయోగించిన నిసార్ ఉపగ్రహంనవంబర్ 7వ తేదీ నుంచి ఆపరేషన్‌లోకి వస్తుందన్నారు. నాసా-ఇస్రో సింథటిక్ అపార్చర్ రేడార్(ఎన్‌ఐఎస్‌ఏఆర్) అత్యంత ఖరీదైన ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్. భూ గ్రహంపై ఉన్న మంచు కేంద్రాలను ప్రతి 12 రోజులకు రెండుసార్లు మానిటర్ చేసే సామర్థ్యం ఆ ఉపగ్రహానికి ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.జూలై 30వ తేదీన జీఎస్‌ఎల్వీ రాకెట్ ద్వారా సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి ఆ శాటిలైట్‌ను ప్రయోగించారు. నిసార్ బరువు సుమారు 2400 కేజీలు. డేటా సమీకరణ పూర్తి అయ్యిందని, నవంబర్ 7వ తేదీన జరిగే భేటీలో శాటిలైట్‌ను అపరేషనల్‌గా ప్రకటించనున్నట్లు నారాయణన్ అన్నారు. ఎమర్జింగ్ సైన్స్, టెక్నాలజీ, ఇన్నోవేషన్ కాన్‌క్లేవ్ సదస్సులో ఆయన ఈ విషయాన్ని తెలిపారు.నిసార్ శాటిలైట్‌లో రెండు సార్ సిస్టమ్స్ ఉన్నాయి. ఒకటి ఎల్ బ్యాండ్. మరొకటి ఎస్ బ్యాండ్ సెన్సార్. ఎల్ బ్యాండ్ రేడార్.. అడవును స్కాన్ చేసి అక్కడ నేత సాంద్రతను, ఫారెస్ట్ బయోమాస్, ఐస్ సర్ఫేస్‌ను అంచనా వేస్తుంది. ఇక ఎస్ బ్యాండ్ రేడార్.. వ్యవసాయ, గ్రాస్‌ల్యాండ్ ఎకోసిస్టమ్, మంచు తేమను స్టడీ చేయనున్నది. మేఘాలు, హిమపాతం నుంచి రెండు సిస్టమ్‌లు డేటాను సేకరిస్తాయన్నారు. నిసార్ అందించే డేటా అసాధారణమైందని, ప్రతి 12 రోజులకు ఓసారి భూమిని స్కాన్ చేయవచ్చు అని, ఈ శాటిలైట్ చాలా ఉపయుక్తంగా ఉంటుందని నారాయణన్ అన్నారు.

# బర్త్‌డే స్పెషల్ కోహ్లీ ఫిట్‌నెస్ సీక్రెట్



టీమ్ ఇండియా స్టార్ క్రికెటర్, పరుగుల రారాజు విరాట్ కోహ్లీ పుట్టిన రోజు నేడు. అండర్ -19 వరల్డ్ కప్ హీరోగా జట్టులోకి వచ్చి.. విలువైన ఆటగాడిగా.. సమర్థుడైన నాయకుడిగా జట్టుపై తన ముద్ర వేసిన కోహ్లీ నేడు 37వ వసంతంలో అడుగుపెట్టాడు ఈ సందర్భంగా కోహ్లీకి సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. సహచర ఆటగాళ్లు, సీనియర్ క్రికెటర్లు, అభిమానులు ఈ క్రికెట్ కింగ్‌కు విషెస్ తెలుపుతున్నారు. ఈ సందర్భంగా కోహ్లీ ఫిట్‌నెస్ సీక్రెట్ ఏంటో తెలుసుకుందాం.కోహ్లీ ఫిట్‌నెస్‌కి అధిక ప్రాధాన్యం ఇస్తాడన్న విషయం అందరికీ తెలిసిందే. ప్రపంచంలోని ఫిట్టెస్ట్ ఎవరు? అని అడిగితే.. కోహ్లీ అని ఎవరైనా ఠక్కున చెప్పేస్తారు. ఇందులో ఎలాంటి సందేహం లేదు. నిరంతరం కష్టపడుతూ తన శరీరాన్ని దృఢంగా ఉంచుకుంటాడు. ఆటతో పాటు ఫిట్‌నెస్‌తో విరాట్ కోట్లాది మంది అభిమానుల మనసు గెలిచాడు. ఫిట్‌నెస్‌లో భారత క్రికెట్ జట్టు సభ్యులందరూ విరాట్‌ను స్ఫూర్తిగా తీసుకుంటారు. వ్యాయామం, డైట్‌కు అంతలా ప్రాధాన్యమిస్తాడు ఈ స్టార్ బ్యాట్స్‌మెన్.ఫిట్‌గా ఉండేందుకు కోహ్లీ మూడింటికే అధిక ప్రాధాన్యత ఇస్తారు. ఫిట్‌నెస్, ఆహారం విషయంలో క్రమశిక్షణతో ఉంటారు. రోజూ ఉదయం లేవగానే కార్డియో వర్కవుట్స్, క్రికెట్ ప్రాక్టీస్ చేస్తారు. ఇక ఆహారం విషయానికి వస్తే.. జంక్ ఫుడ్ అస్సలు తినరు. కూల్ డ్రింక్స్ వంటి వాటికి దూరంగా ఉంటారు. ఇక కోహ్లీ నిద్రకు కూడా తగిన ప్రాధాన్యత ఇస్తారు. నిద్ర విషయంలో అస్సలు రాజీపడరు. దాదాపు ఎనిమిది గంటలపాటు ప్రశాంతంగా నిద్రపోతారు. మంచి నిద్రతో తగిన విశ్రాంతి దొరుకుతుందని కోహ్లీ భావిస్తారు. కోహ్లీ ఫిట్‌నెస్ వెనుక ఉన్న ఈ రహస్యాన్నిఆయన సతీమణి, స్టార్ నటి అనుష్క శర్మ ఓ ఇంటర్వ్యూలో బయటపెట్టారు.

# వరల్డ్ కప్ కోచ్‌కు ఘన స్వాగతం



ప్రపంచ కప్ కోసం 47 ఏళ్లుగా నిరీక్షిస్తున్న భారత మహిళల జట్టు కలను సాకారం చేశాడు కోచ్ అన్మోల్ మజుందార్. క్రికెటర్‌గా పెద్ద రికార్డులేమీ సాధించని అతడు హర్మన్‌ప్రీత్ కౌర్ బృందాన్ని ఛాంపియన్లుగా మలిచిన తీరును వేనోళ్ల కొనియాడుతున్నారు క్రీడా ప్రముఖులు. దశాబ్దాలుగా అందకుండా ఊరిస్తున్న మెగా ట్రోఫీని పట్టేయడంలో కీలకమైన మజుందార్‌పై సర్వత్రా ప్రశంసలు కురుస్తున్నాయి. భారత జట్టు గొప్ప కోచ్‌లలో ఒకడిగా ఆయన పేరు దేశమంతా మార్మోగిపోతోంది. ఆయన కంటపడితే చాలు అభినందనల్లో ముంచెత్తుతున్నారు ఫ్యాన్స్. మహిళల జట్టు చరిత్ర సృష్టించడంలో కీలకమైన మజుందార్‌కు అతడి నివాసం వద్ద ఘన స్వాగతం లభించింది. హర్మన్‌ప్రీత్ సారథ్యంలోని టీమిండియాను వరల్డ్ కప్ ముద్దాడేలా చేసిన కోచ్ మజుందార్‌కు ఇరుగుపొరుగు వాళ్లు వినూత్నంగా స్వాగతం పలికారు. విల్లే పార్లేలోని తన నివాసానికి మంగళవారం ఆయన వెళ్లగానే.. స్థానికులు అభినందల్లో ముంచెత్తారు. బ్యాండ్ బాజాలతో.. గులాబా రెమ్మలతో మజుందార్‌కు స్వాగతం పలికారు. కొందరు బ్యాట్లు చేతబూని అచ్చం క్రికెట్ మైదానంలో మాదిరిగా గార్డ్ ఆఫ్ హానర్‌తో ఆయనకు మర్చిపోలేని విధంగా వెల్‌కమ్ చెప్పారు. తనపై వాళ్లు చూపిస్తున్న ప్రేమాభిమానాలకు సంబురపడిపోయిన మజుందార్.. కూల్‌గా నడుచుకుంటూ తన ఇంటికి వెళ్లారు. ప్రస్తుతం ఆ వీడియో నెట్టింట వైరలవుతోంది.ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదుక్రికెటర్‌గా జాతీయ జట్టు తరఫున ఒక్క మ్యాచ్ కూడా ఆడని మజుందార్ కోచ్‌గా టీమిండియాను విశ్వ విజేతగా నిలిపాడు. రెండేళ్ల క్రితం బాధ్యతలు చేపట్టిన అతడు జట్టులో నిలకడ, స్థిరత్వం.. విజయకాంక్ష వంటి లక్షణాలను రగిల్చాడు. కెప్టెన్ హర్మన్‌తో కలిసి ప్రతిభావంతులకు ప్రాధాన్యమిచ్చిన ఆయన.. వరల్డ్ కప్‌లో తన మార్క్ చూపించాడు. రెండు విజయాల తర్వాత వరుసగా మూడు పరాజయాలు ఎదురైన వేళ 'అధైర్యపడొద్దని.. సొంతగడ్డపై కప్‌ను గెలిచే సత్తా మీకుంద'ని హర్మన్ టీమ్‌లో ఆత్మవిశ్వాసాన్ని నూరిపోశాడు. ఇంకేముంది.. న్యూజిలాండ్‌పై భారీ విజయంతో సెమీస్ చేరిన టీమిండియా.. ఫైనల్లో ఆస్ట్రేలియాపై 5 వికెట్ల విజయంతో మూడోసారి ఫైనల్‌కు దూసుకెళ్లింది. టైటిల్ పోరుకు ముందు ..'ఈ ఏడు గంటలు చాలా కీలకం. ఏం ఆలోచించకుండి. కప్ మనదే' అనే సందేశంతో భారత బృందాన్ని కార్యోన్ముఖులను చేశాడు మజుందార్. కోచ్ మాటల్ని ఒంటబట్టించుకున్న భారత క్రికెటర్లు.. గెలవాలనే కసితో బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్‌లో సత్తా చాటారు. సమిష్టిగా రాణించి 52 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికా తొలి కప్ కలను చెదరగొడుతూ జగజ్జేతలుగా అవతరించారు

# టీ20ల్లో తోపు, వన్డేల్లో జీరో




టీ20 ఫార్మాట్‌లో మిస్టర్ 360గా ప్రపంచవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్న భారత స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ ప్రస్తుతం తన వన్డే కెరీర్‌పై దృష్టి సారించాడు. టెస్టులు, టీ20లలో అద్భుతంగా రాణించినప్పటికీ, 50 ఓవర్ల ఫార్మాట్‌లో మాత్రం ఆశించిన స్థాయిలో ప్రదర్శన చేయలేకపోవడం సూర్యకుమార్‌ను కలవరపెడుతోంది.వన్డేలలో సూర్యకుమార్ విఫలం.టీ20 క్రికెట్‌లో సూర్యకుమార్ యాదవ్ అద్భుతమైన స్ట్రైక్ రేట్‌తో ఆడుతూ ఐసీసీ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో నిలిచాడు. అయితే, వన్డే ఫార్మాట్‌లోకి అడుగుపెట్టినప్పటి నుంచి అతను నిలకడైన ప్రదర్శన చేయడంలో ఇబ్బంది పడుతున్నాడు.ఇప్పటి వరకు సూర్యకుమార్ 37 వన్డేల్లో కేవలం 25.76 సగటుతో 773 పరుగులు మాత్రమే చేశాడు. ఈ క్రమంలో తాను వన్డే క్రికెట్‌ను కూడా టీ20 లాగే ఆడాలని అనుకున్నానని, అయితే ఆ ఆలోచన సరైంది కాదని ఇప్పుడు అర్థమైందని సూర్యకుమార్ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు. ఫార్మాట్‌ల మధ్య ఏబీడీకి సూర్యకుమార్ సందేశం.సూర్యకుమార్ యాదవ్, ఏబీ డివిలియర్స్‌ను తన ఆదర్శంగా భావిస్తాడు. మైదానం చుట్టూ షాట్లు కొట్టే అతని సామర్థ్యాన్ని తరచుగా ఏబీ డివిలియర్స్‌తో పోలుస్తుంటారు. ఈ నేపథ్యంలోనే, తన వన్డే కెరీర్‌కు మళ్ళీ జీవం పోయడానికి డివిలియర్స్ సలహా కావాలని సూర్యకుమార్ అడిగాడ"త్వరలో నేను అతన్ని (ఏబీ డివిలియర్స్) కలిస్తే, టీ20లు, వన్డేలను అతను ఎలా బ్యాలెన్స్ చేశాడో అడగాలనుకుంటున్నాను. నేను అలా చేయలేకపోయాను. వన్డేలను కూడా టీ20ల్లాగే ఆడాలని అనుకున్నాను. రెండు ఫార్మాట్‌లలో విజయం సాధించడానికి అతను ఏం చేశాడో తెలుసుకోవాలనుకుంటున్నాను" అంటూ చెప్పుకొచ్చాడు."ఏబీ, మీరు ఈ మాట వింటున్నట్లయితే, దయచేసి నన్ను త్వరగా సంప్రదించండి. ఎందుకంటే, నా ముందు ఇంకా ముఖ్యమైన మూడు-నాలుగు సంవత్సరాలు ఉన్నాయి. నేను వన్డే క్రికెట్ ఆడాలని చాలా ఆసక్తిగా ఉన్నాను. దయచేసి నాకు సహాయం చేయండి! నేను టీ20లు, వన్డేలను సమతుల్యం చేసుకోలేకపోయాను" అని సూర్యకుమార్ బహిరంగంగా విజ్ఞప్తి చేశాడుఎందుకు ఏబీ డివిలియర్స్?ఏబీ డివిలియర్స్ అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యుత్తమ వైట్-బాల్ ఆటగాళ్ళలో ఒకరిగా పేరుగాంచాడు. అతని బ్యాటింగ్ టెక్నిక్, మైదానంలో అన్ని వైపులా షాట్లు ఆడగల సామర్థ్యం అతన్ని "మిస్టర్ 360cగా మార్చాయి. కాగా, ఏబీడీ వన్డేలలో 50కి పైగా సగటు, 100కు పైగా స్ట్రైక్ రేట్‌తో రాణించిన సంగతి తెలిసిందేవన్డే జట్టులోకి తిరిగి రావాలని పట్టుదలతో ఉన్న సూర్యకుమార్ యాదవ్, తన కలలను సాకారం చేసుకోవడానికి ఏబీ డివిలియర్స్ సహాయాన్ని కోరడం ప్రస్తుతం క్రికెట్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. డివిలియర్స్ దీనిపై ఎలా స్పందిస్తారో చూడాలి.

# మళ్లీ లక్షకు బంగారం ధర



నిన్నమొన్నటిదాకా పరుగులు పెట్టిన బంగారం ధరలు ఇప్పుడు తగ్గుముఖం పట్టాయి. అంతర్జాతీయ మార్కెట్లలో నెలకొన్న పరిస్థితులు.. పుత్తడి డిమాండ్‌ను అమాంతం తగ్గించేస్తున్నాయి మరి. ఈ ట్రెండ్ ఇలాగే కొనసాగితే భారత్‌లో 24 క్యారెట్ 10 గ్రాముల ధర మళ్లీ లక్ష రూపాయల స్థాయికి దిగొస్తుందన్నది నిపుణుల అంచనా. రికార్డుల మోత మోగించిన గోల్డ్ మార్కెట్‌ను నిశబ్దం ఆవరించింది. దాదాపు నెల కిందట ఆల్‌టైమ్ హై స్థాయిని తాకిన బంగారం ధరలు ఇప్పుడు దిగొస్తున్నాయి. ముఖ్యంగా దేశ, విదేశీ మార్కెట్లలో పడిపోతున్న పుత్తడి డిమాండ్‌ను.. చైనా నిర్ణయం మరింత దిగజార్చుతున్నది. ఇన్నాళ్లూ గోల్డ్ సేల్స్‌పై అక్కడి రిటైలర్లకు ఇచ్చిన విలువ ఆధారిత పన్ను (వ్యాట్) మినహాయింపును ఎత్తేశారు. ఈ నెల (నవంబర్) 1 నుంచి షాంఘై గోల్డ్ ఎక్స్చేంజ్ నుంచి కొనే పసిడికి వ్యాట్ వర్తిస్తుందని చైనా ఆర్థిక మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. బంగారం ఏ రూపంలో ఉన్నా పన్ను చెల్లించాల్సిందేనని చెప్పింది. నగలు, నాణేలు, కడ్డీలు, పారిశ్రామిక అవసరాలన్నింటికీ విక్రయించే గోల్డ్ ధరలు ఇప్పుడు ఒక్కసారిగా పెరిగిపోయాయి.ఇదీ సంగతి.బంగారం కొనుగోళ్లలో ప్రపంచంలోనే చైనా మొదటి స్థానంలో ఉన్నది. అక్కడి మార్కెట్‌లో గోల్డ్‌కు డిమాండ్ విపరీతంగా ఉంటుంది మరి. ఇందుకు ఆ దేశ ప్రభుత్వం పసిడి అమ్మకాలపై ఇచ్చిన పన్ను మినహాయింపు కూడా కారణమే. అయితే ఇప్పుడా ప్రోత్సాహకానికి బ్రేక్ పడింది. దీంతో మార్కెట్‌లో పెరిగిన ధరలు.. సహజంగానే విక్రయాలపై ప్రభావం చూపనున్నాయి. ఇప్పటికే అది కనిపిస్తున్నది కూడా. ఈ క్రమంలో చైనాకు పసిడి దిగుమతులు తగ్గిపోవచ్చని అంటున్నారు. దీనివల్ల అంతర్జాతీయ మార్కెట్‌లో డిమాండ్ తగ్గి ధరలు ఇంకా పతనమయ్యే అవకాశాలే ఎక్కువ. దీంతో చైనా తర్వాత అత్యధికంగా పసిడిని కొంటున్న భారత్‌కు ఇది కలిసిరానున్నదని ఎక్స్‌పర్ట్స్ మాట. ఇకపై భారత్‌కు వచ్చే బంగారం దిగుమతులు మరింత చౌక అవుతాయని, ఫలితంగా మార్కెట్‌లో ధరలూ దిగొస్తాయని వారు ప్రస్తుత ట్రేడింగ్ సరళిని విశ్లేషిస్తున్నారు. అంతేగాక డాలర్‌తో పోల్చితే రూపాయి విలువ బలపడితే.. దిగుమతులకు చెల్లింపులు మరింత సులభతరం అవుతుందని అంటున్నారు.10 గ్రాములు.. 10 వేలు డౌన్‌అక్టోబర్ 17న భారతీయ మార్కెట్‌లో 24 క్యారెట్ 10 గ్రాముల ధర ఏకంగా రూ.1,34,800 పలికింది. ఇప్పుడది రూ.1,24,100 వద్దకు దిగింది. ఇంచుమించుగా గడిచిన 20 రోజుల్లో రూ.10,700 తగ్గుముఖం పట్టింది. ఈ నేపథ్యంలో మారిన చైనా ట్యాక్స్ రూల్స్.. ఇంకా భారతీయ మార్కెట్‌లో రేట్లను దించుతాయన్న అంచనాలు నెలకొన్నాయి. ఇది రిటైల్ సేల్స్‌ను ప్రభావితం చేస్తున్నదని నగల వ్యాపారులూ చెప్తున్నారు. ఈ రివర్స్ ట్రెండ్ ఇలాగే కొనసాగితే ఈ ఏడాది చివరికల్లా మళ్లీ మేలిమి బంగారం ధర తులం లక్ష రూపాయలకు రావచ్చని అంటున్నారంతా.ఒక్కరోజే రూ.1,200 తగ్గుముఖందేశీయ మార్కెట్‌లో బంగారం ధరలు రోజుకింత పడిపోతూనే ఉన్నాయి. మంగళవారం 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) తులం ధర రూ.1,200 తగ్గింది. దీంతో ఢిల్లీ స్పాట్ మార్కెట్‌లో రూ.1,24,100గా నమోదైంది. కిలో వెండి ధర కూడా రూ.2,500 క్షీణించి రూ.1,51,500 వద్ద స్థిరపడింది. గత నెల అక్టోబర్ 14న ఇది ఆల్‌టైమ్ హైని తాకుతూ రూ.1,85,000 పలికిన విషయం తెలిసిందే. దీంతో 20 రోజుల్లో రేటు రూ.33,500 దిగజారినైట్టైంది. ఇదిలావుంటే హైదరాబాద్‌లో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.710 తగ్గి రూ.1,22,460గా ఉన్నది.22 క్యారెట్ (99.5 స్వచ్ఛత) పుత్తడి విలువ రూ.650 దిగి రూ.1,12,250కి తగ్గింది. అంతర్జాతీయంగా.. ఔన్స్ గోల్డ్ విలువ 7.84 డాలర్లు పడిపోయి 3,993.65 డాలర్లకు చేరింది. వెండి రేటూ దాదాపు 1 శాతం తగ్గి 47.73 డాలర్లుగా ఉన్నది. డాలర్ ఇండెక్స్ 0.12 శాతం పుంజుకొని 99.99కి చేరడం, వచ్చే ద్రవ్య సమీక్షలో కీలక వడ్డీరేట్ల తగ్గింపు ఉండబోదని అమెరికా రిజర్వ్ బ్యాంక్ సంకేతాలు ఇవ్వడం.. గోల్డ్ మార్కెట్‌ను షేక్ చేశాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టేవారికి బిగ్ అలర్ట్



గత కొన్ని నెలలుగా ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు బుల్లిష్ పథంలో ఉన్నాయి. కంపెనీల పెరుగుదల, రేటు కోతల అంచనాలు, బలమైన కార్పొరేట్ ఆదాయాలు మార్కెట్‌ను కొత్త ఎత్తులకు పంపించాయి. అమెరికా, జపాన్, కొరియా, చైనాలలో సూచీలు రికార్డు స్థాయిలో ఉన్నాయి. రెండు బ్యాంకులు (గోల్డ్‌మన్ సాచ్స్, మోర్గాన్ స్టాన్లీ) రాబోయే సంవత్సరాల్లో ఆసియా, ముఖ్యంగా భారతదేశం, చైనా, జపాన్, హాంకాంగ్ ప్రపంచ వృద్ధికి కేంద్రంగా మారుతాయని విశ్వసిస్తున్నాయి. భారతదేశంలో మౌలిక సదుపాయాల సౌకర్యాలు, తయారీ వేగం, అలాగే జపాన్‌లో కార్పొరేట్ సంస్కరణలు రెండూ దీర్ఘకాలంలో మార్కెట్‌కు శుభవార్త.స్టాక్ మార్కెట్‌లో ర్యాలీ తర్వాత స్వల్ప క్షీణత సాధారణమేనని గోల్డ్‌మన్ సాచ్స్, మోర్గాన్ స్టాన్లీ చెబుతున్నారు. గోల్డ్‌మన్ సాచ్స్ సీఈఓ డేవిడ్ సోలమన్ ప్రకారం రాబోయే 12 నుండి 24 నెలల్లో మార్కెట్ 10 నుండి 20 శాతం వరకు పడిపోవచ్చు. అయితే ఈ క్షీణత దీర్ఘకాలిక బుల్లిష్ ట్రెండ్‌లో భాగంగా ఉంటుంది. చిన్న చిన్న షాక్‌లకు భయపడే బదులు పెట్టుబడిదారులు పెట్టుబడి పెట్టడం కొనసాగించి, వారి పోర్ట్‌ఫోలియోలను తిరిగి సమతుల్యం చేసుకోవాలని ఆయన అన్నారు. సరళంగా చెప్పాలంటే మీ పెట్టుబడులను సమీక్షించండి, ఈ క్షీణతతో తొందరపడకండి. మోర్గాన్ స్టాన్లీటెడ్ పిక్ ప్రకారం మార్కెట్‌లో 10-15 శాతం క్షీణత చెడ్డ విషయం కాదు. కొన్నిసార్లు మార్కెట్ స్లో అవుతుంది, మళ్లీ పుంజుకుంటుంది. ఫెడరల్ రిజర్వ్ చైర్మన్ జెరోమ్ పావెల్, బ్రిటిష్ బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ గవర్నర్ ఆంద్రూ బెయిలీ కూడా మార్కెట్ విలువలు చాలా ఎక్కువగా ఉన్నాయని హెచ్చరించారు. కాబట్టి మార్కెట్ క్షీణించినట్లయితే దానిని క్రాష్ కాకుండా దిద్దుబాటుగా పరిగణించండి. బలమైన పోర్ట్‌ఫోలియోలు ఉన్నవారు ఈ సమయంలో భయపడాల్సిన అవసరం లేదని సోలమన్, పిక్ ఇద్దరూ అంటున్నారు. మీరు దీర్ఘకాలికంగా మంచి నాణ్యత గల స్టాక్‌లలో పెట్టుబడి పెట్టి ఉంటే, చింతించకండి. చిన్న పెట్టుబడిదారులు మాంద్యం సమయంలో వారి లేదా కొనుగోళ్లను క్రమంగా పెంచుకోవచ్చు.

# ఇన్సూరెన్స్ ఉన్నా కూడా ఆస్పత్రిలో బిల్లు కట్టమంటున్నారా




కొన్ని సార్లు మనకు హెల్త్ ఇన్సూరెన్స్ ఉన్నా కూడా ఆస్పత్రిలో ఎక్స్‌ట్రా బిల్లు కట్టమంటారు. ఎందుకంటే.. సాధారణ హెల్త్ ఇన్సూరెన్స్ ప్రతి అనారోగ్యాన్ని కవర్ చేయదు. క్యాన్సర్, గుండెపోటు లేదా మూత్రపిండాల వైఫల్యం వంటి తీవ్రమైన అనారోగ్యాలకు ఈ పాలసీ ప్రత్యేకంగా ప్రభావవంతంగా ఉండదు. కాబట్టి మీ ప్రస్తుత పాలసీకి క్రిటికల్ ఇల్నెస్ కవరేజీని యాడ్ చేసుకుంటే మంచిది. చిన్న అదనపు ప్రీమియం చెల్లించడం ద్వారా లక్షల్లో ఉండే వైద్య ఖర్చులను నుంచి తప్పించుకోవచ్చు. తీవ్రమైన అనారోగ్యాలలో ఆసుపత్రిలో చేరడం, ఇంటి ఖర్చులు, మందులు, ఆదాయ నష్టం కూడా ఉండవచ్చు. తీవ్రమైన అనారోగ్య కవర్ మీ వైద్య ఖర్చులు, ఇతర అవసరాలను కవర్ చేయడానికి ఏక మొత్తాన్ని అందిస్తుంది. ఇది భీమా మాత్రమే కాదు, కష్ట సమయాల్లో ఆర్థికంగా ప్రాణాధారం.అయితే చాలా మంది ఫారమ్‌లను పూరించడానికి ఏజెంట్లపై ఆధారపడతారు. ఆ తరువాత చింతిస్తారు. ఎందుకంటే బీమాను కొనుగోలు చేసే ముందు, కవరేజీని, వెయిటింగ్ పీరియడ్‌తో సహా, ఫ్యామిలీ ఫ్లోటర్ ప్లాన్లో చేర్చారో లేదో చెక్ చేసుకోరు. ఈ చిన్న చిన్న తప్పులతో తర్వాత చాలా ఇబ్బంది పడతారు. అలాగే ఆరోగ్య బీమా సెక్షన్ 80%ణ% కింద పన్ను ప్రయోజనాలను అందిస్తుంది, కానీ మీరు రైడర్‌ను యాడ్ చేస్తే, దాన్ని కూడా సద్వినియోగం చేసుకోండి. ఇది ప్రీమియం భారాన్ని తగ్గిస్తుంది, పొదుపును పెంచుతుంది. మీ పాలసీని తెలివిగా నవీకరించడం అంటే భద్రత, పొదుపు రెండూ రెట్టింపు ప్రయోజనాలను కలిగి ఉంటాయి.మీరు 40 ఏళ్లు పైబడిన వారైతే లేదా అధిక-రిస్క్ ఉద్యోగం చేస్తుంటే, క్రిటికల్ ఇల్నెస్ కవరేజ్ తప్పనిసరి పెట్టుబడి. ఈ వయస్సులో, అనారోగ్య ప్రమాదం పెరుగుతుంది, చికిత్స మరింత ఖరీదైనదిగా మారుతుంది. మీ మొత్తం పొదుపును ఆసుపత్రి బిల్లుగా మారకుండా మీ పాలసీని సకాలంలో అప్డేట్ చేసుకోండి.

# మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్



భారత ఆర్థిక వ్యవస్థ బలం గురించి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కీలక ప్రకటన చేశారు. భారత్ నేడు ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటి అని, త్వరలో ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరిస్తుందని ఆమె అన్నారు. ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లోని విద్యార్థులతో మాట్లాడుతూ భారత్ నేడు తన ఆర్థిక బలం మీద తన సొంత కాళ్ళపై దృఢంగా నిలబడిందని కేంద్ర మంత్రి తెలిపారు. 2014లో 10వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ నుండి ఐదవ స్థానానికి, ఇప్పుడు నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థకు మనం ఎదిగాం అనేది మమ్మల్ని ప్రత్యేకంగా నిలబెట్టింది. భారత్ బహుశా త్వరలో మూడవ స్థానానికి చేరుకుంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.మెరుగుపడ్డ జీవన ప్రమాణాలుఈ పురోగతి గణాంకాలకే పరిమితం కాదని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ ప్రయత్నాలు ఇప్పటివరకు 25 మిలియన్ల మందిని బహుమితీయ పేదరికం నుండి విజయవంతంగా బయటకు తీసుకువచ్చాయి.

# ప్రభాస్,. పవన్ కళ్యాణ్ రిజెక్ట్ చేసిన కథ రామ్ చరణ్ వద్దకు



సినిమా ప్రపంచంలో కథల ప్రయాణం చాలా ఆసక్తికరంగా ఉంటుంది. ఒక హీరో వద్ద మొదలైన కథ చివరికి ఇంకో హీరో చేతిలో పడి పెద్ద హిట్ అవడం సర్వసాధారణం. హీరోలు ఒక్కోసారి కథను ఎంపిక చేసేటప్పుడు తమ ఇమేజ్, అభిమానుల రియాక్షన్, బిజినెస్ కాలిక్యులేషన్స్ లాంటి అంశాలను పరిగణలోకి తీసుకుంటారు. అందుకే చాలా మంచి కథలు చేతులు మారి చివరికి ఎవరికో సక్సెస్‌ని అందిస్తాయి. ఇలా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ , పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఇద్దరూ వదిలేసిన ఒక కథతో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ఘన విజయాన్ని అందుకున్నాడు. ఆ సినిమా మరేదో కాదు “నాయక్”.పవన్ కళ్యాణ్ కెరీర్‌లో బ్లాక్ బస్టర్ సినిమాలు ఎన్ని ఉన్నా, ఆయన వదిలేసిన సినిమాల లిస్ట్ కూడా అంతే పెద్దది. ఇడియట్ , అతడు, ఇట్లు శ్రావణి సుబ్రమణ్యం , పోకిరి , అమ్మానాన్న ఓ తమిళ అమ్మాయి వంటి హిట్లు మొదట పవన్ కళ్యాణ్ చెంతకు వచ్చాయి. అలాగే ప్రభాస్ కూడా ఒక్కడు , దిల్ ,ఆర్య , బృందావనం , డాన్ శీను , ఊసరవెల్లి వంటి చిత్రాలను వివిధ కారణాలతో తిరస్కరించాడు. అయితే, వి.వి. వినాయక్ దర్శకత్వంలో తెరకెక్కిన “నాయక్” కథ ముందుగా ప్రభాస్‌కి వినిపించారట. అప్పటికి ఆయన మిర్చి సినిమా షూటింగ్‌లో బిజీగా ఉండటంతో ఆ ప్రాజెక్ట్‌ను వదిలేశారట. అంతకుముందే అదే కథ పవన్ కళ్యాణ్‌కి కూడా చెప్పారట. కానీ ఆయన కూడా పెద్దగా ఆసక్తి చూపించలేదు.తర్వాత ఆ స్క్రిప్ట్ రామ్ చరణ్ దగ్గరకు వెళ్లింది. వినాయక్‌తో కలసి రామ్ చరణ్ అంగీకరించడంతో “నాయక్” సినిమా రూపుదిద్దుకుంది. ద్విపాత్రాభినయం, మాస్ ఎంటర్‌టైన్‌మెంట్, దేవిశ్రీ సంగీతం అన్ని కలిసి రావడంతో ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర పెద్ద విజయం సాధించింది. అలా ఇద్దరు స్టార్ ఘన విజయాన్ని సాధించడం విశేషం. “నాయక్” చరణ్ కెరీర్‌లోని కమర్షియల్ బ్లాక్ బస్టర్స్‌లో ఒకటిగా నిలిచిపోయింది. ప్రస్తుతం చరణ్.. బుచ్చిబాబు దర్శకత్వంలో పెద్ది అనే చిత్రం చేస్తున్నాడు. ఈ సినిమా కూడా చరణ్‌కి పెద్ద హిట్ ఇస్తుందని భావిస్తున్నారు.

# రాజమౌళి మ్యాజిక్ మళ్లీ పనిచేయలేదా




దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన విజువల్ వండర్ ‘బాహుబలి’ని మళ్లీ రీ-రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. ‘బాహుబలి: ది ఎపిక్’ పేరుతో రెండు భాగాలను కలిపి ఒకే సినిమాగా మేకర్స్ విడుదల చేశారు. అయితే, ఈ సినిమా రీ-రిలీజ్‌లో రికార్డులు సృష్టిస్తుంది అనుకుంటే బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితం అందుకోలేదని తెలుస్తోంది. దాదాపు రూ.100 కోట్ల నుంచి రూ.150 కోట్ల వరకు కలెక్షన్లు ఆశించిన చిత్రబృందానికి ఇప్పటివరకు రూ. 50 కోట్లు కూడా వసూళ్లు సాధించలేదని తెలుస్తుంది. మొదటి రోజు దక్కిన భారీ ఓపెనింగ్స్ తర్వాత వసూళ్లు నెమ్మదించడంతో సినీ నిపుణులు దీనిపై తమ విశ్లేషణను పంచుకున్నారు.ట్రేడ్ విశ్లేషకుల ప్రకారం ‘ది ఎపిక్’ వసూళ్లు మందగించడానికి ప్రధానంగా చాలా కారణాలు ఉన్నట్లు తెలుస్తుంది. ఇందులో ముఖ్యంగా ప్రేక్షకులు ఇప్పటికే టీవీలు, ఓటీటీలలో ఈ సినిమాను అనేకసార్లు చూసేయడంతో ఎడిట్ చేసిన వెర్షన్‌లో కొత్తదనం లేకపోవడం ఒక ప్రధాన లోపంగా మారింది. అలాగే రెండు భాగాల సినిమాను ఒకేసారి 3 గంటల 45 నిమిషాల భారీ నిడివితో మళ్లీ చూడాలంటే ప్రేక్షకులకు విరక్తి వచ్చిందని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ఈ భారీ నిడివి కారణంగా, వీకెండ్ తర్వాత షోల సంఖ్య తగ్గడం, ప్రేక్షకులు ఎక్కువ సమయం కేటాయించడానికి వెనుకడుగు వేయడం స్పష్టంగా కనిపించింది.మరో ముఖ్యమైన కారణం హిందీ మార్కెట్‌లో వైఫల్యం. తెలుగు రాష్ట్రాలలో రీ-రిలీజ్‌లలో రికార్డులు సృష్టించినప్పటికీ దాదాపు రూ. 500 కోట్లు వసూలు చేసిన హిందీ మార్కెట్‌లో మాత్రం వసూళ్లు అత్యంత మందకొడిగా సాగాయి. హిందీ ప్రేక్షకులకు మరోసారి ఈ కథను థియేటర్‌లో చూసే ఆసక్తి పెద్దగా లేకపోవడాన్ని ట్రేడ్ నిపుణులు గుర్తించారు. ఇక నిడివిని తగ్గించే క్రమంలో రాజమౌళి కొన్ని కీలకమైన పాటలు, సన్నివేశాలను (ఉదా. అవంతిక-శివుడి లవ్ ట్రాక్, సూపర్ హిట్ సాంగ్స్) తొలగించడం కూడా అభిమానుల నుండి కొంత నిరాశను తెచ్చిపెట్టి, వసూళ్లపై ప్రభావం చూపింది.అయితే ఈ చిత్రం అంచనాలు అందుకోలేకపోయినప్పటికీ ‘బాహుబలి: ది ఎపిక్’ ఒక రీ-రిలీజ్ చిత్రంగా మాత్రం భారతీయ సినీ చరిత్రలో కొత్త అధ్యాయాన్ని లిఖించింది. ఇండియాలో రీ-రిలీజ్ అయిన చిత్రాలన్నింటిలోనూ అత్యధిక ఓపెనింగ్ వసూళ్లు సాధించిన సినిమాగా రికార్డు సృష్టించింది. అలాగే తెలుగు రాష్ట్రాలలో అడ్వాన్స్ బుకింగ్‌లు, మొదటి రోజు కలెక్షన్లు ఒక కొత్త సినిమా స్థాయిని తలపించాయి. నిస్సందేహంగా, ‘బాహుబలి: ది ఎపిక్’ భారతీయ సినిమా బ్రాండ్ వాల్యూను మరోసారి చాటి చెప్పింది. అయితే ఇప్పటికే ప్రేక్షకుల మదిలో చెరిగిపోని విధంగా ముద్ర వేసిన అసలు భాగ మళ్లీ అందుకోవడం ఎంత కష్టమనే విషయాన్ని ఈ చిత్రం బాక్సాఫీస్ ఫలితాలు మరోసారి రుజువు చేశాయని సినీ పండితులు విశ్లేషిస్తున్నారు

# అందుకే స్పెషల్ సాంగ్ చేశా?



చాలా మంది చిన్న వయసులోనే హీరోయిన్స్ గా ఇండస్ట్రీలోకి అడుగుపెడుతున్నారు. అలా వచ్చి ఇప్పుడు సూపర్ హిట్స్ తో దూసుకుపోతున్నారు. అలాంటి వారిలో పైన కనిపిస్తున్న ముద్దుగుమ్మ ఒకరు. పిన్న వయసులోనే సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది . కేవలం 14 ఏళ్ల వయసులోనే హీరోయిన్ గా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. ఇప్పుడు ఆమె అందరూ హీరోలకు ఆమె ఫేవరెట్ హీరోయిన్ గా మారిపోయింది. యంగ్ హీరోలందరూ ఆమెనే మొదటి ఛాయిస్ గా తీసుకుంటున్నారు. ఇప్పుడు టాలీవుడ్ లో ఎక్కడ చూసిన ఆమె పేరే వినిపిస్తుంది. ఇంతకూ ఆ ముద్దుగుమ్మ ఎవరో గుర్తుపట్టారా.? సినిమాల్లో హీరోయిన్ గా సినిమాలు చేస్తూనే ఇప్పుడు స్పెషల్ సాంగ్స్ తోనూ అదరగొడుతుంది. ఇంతకూ ఆ చిన్నది ఎవరో గుర్తుపట్టారా.?23ఏళ్లకే రూ. 250 కోట్లకు పైగా ఆస్తులు..ఈ సీరియల్ బ్యూటీ మామూల్ది కాదు భయ్యా..ఆమె అందం, అభినయం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటాయి. క్యూట్ ఎక్స్ ప్రేక్షన్స్ కు పెట్టింది పేరు ఆ ముద్దుగుమ్మ. ఆమె మరెవరో కాదు లేటెస్ట్ సెన్సేషన్, డాన్సింగ్ క్వీన్ శ్రీలీల. 2017లో కిస్ అనే కన్నడ సినిమా ద్వారా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది ఈ ముద్దుగుమ్మ. ఆ తర్వాత తెలుగులోకి అడుగుపెట్టింది. తెలుగులో వరుసగా సినిమాలు చేస్తుంది. ఆ తర్వాత స్టార్ హీరోయిన్ గా మారింది శ్రీలీల. స్కంద, భగవంత్ కేసరి, ఆదికేశవ, ఎక్స్‌ట్రా ఆర్డినరీ మాన్, గుంటూరు కారం రీసెంట్ గా మాస్ జాతర చిత్రాల్లో నటించింది.అప్పుడు మెగాస్టార్ సినిమాలో చైల్డ్ ఆర్టిస్ట్.. ఇప్పుడు క్రేజీ హీరోయిన్.వీటిల్లో గుంటూరు కారం, భగవంత్ కేసరి బాగా ఆడాయి. పవన్ కళ్యాణ్ సరసన ఉస్తాద్ భగత్ సింగ్‌లో నటిస్తుంది ఈ బ్యూటీ. అలాగే రీసెంట్ గా పుష్ప 2లో స్పెషల్ సాంగ్ చేసి అదరగొట్టింది. ఇటీవలే విడుదలైన జూనియర్ అనే సినిమాలో హీరోయిన్ గా చేసింది. తాజాగా ఈ అమ్మడు మాట్లాడుతూ.. స్పెషల్ సాంగ్స్ గురించి ఆసక్తికర సమాధానం చెప్పింది. పుష్ప సినిమాలో స్పెషల్ సాంగ్ చేయడం పై ఆసక్తికర విషయం బయట పెట్టింది. ఇండస్ట్రీలో అందరూ నన్ను డాన్సర్ గానే చూస్తున్నారు. పుష్ప 2లో చేసిన ఐటమ్ సాంగ్ మీ కెరీర్‌పై ఎఫెక్ట్ చూపిందా? అనే ప్రశ్నకు సమాధానం ఇస్తూ.. “అవును, ఆ సినిమా నా కెరీర్‌పై ప్రభావం చూపింది. అలాంటి పెద్ద ప్రాజెక్టులో భాగం కావడం నాకు గర్వకారణం. కానీ ఇలాంటి ఐటమ్ సాంగ్స్ వేరే సినిమాల్లో మాత్రం చేయను. ‘పుష్ప 2’ సినిమా వేరు. అల్లు అర్జున్, సుకుమార్ వంటి టాలెంటెడ్ టీమ్‌తో పనిచేయడం ఒక స్పెషల్ ఎక్స్ పీరియన్స్ అని చెప్పుకొచ్చింది శ్రీలీల. ఈ కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.

# గ్లామర్‌తో కొడుతున్న రకుల్ ప్రీత్ సింగ్



స్టార్ హీరోయిన్ల జాబితాలో ఒకప్పుడు టాప్‌లో నిలిచిన పేరు రకుల్ ప్రీత్ సింగ్. టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు తన క్యూట్ లుక్స్, స్మార్ట్ అటిట్యూడ్, బబ్లీ ఎనర్జీతో ఫ్యాన్స్ హార్ట్‌ని కొల్లగొట్టింది ఈ పంజాబీ సుందరి. కానీ ఇప్పుడు ఆ గ్లామర్ గేమ్ కొంచెం కష్టాల్లో ఉంది. రకుల్ కెరీర్ ఎటువైపు వెళ్తుంది..? గ్లామర్ షోతో నెట్టుకొస్తుందా..? అనే అనుమానాలు వస్తున్నాయిప్పుడు. రకుల్‌కు గ్లామర్ షో కొత్తేమీ కాదు. కెరీర్ ప్రారంభం నుంచి ఆమె లుక్, స్టైల్, ఫిట్‌నెస్ అన్నీ పర్ఫెక్టుగా ఉండేవి. టాలీవుడ్‌లో ఆమె చేసిన వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, కరెంట్ తీగ, ధృవ లాంటి సినిమాలు బ్యూటీతో పాటు నటనకు కూడా నిదర్శనమే. కానీ టైమ్ గడుస్తున్న కొద్దీ.. ఇండస్ట్రీలో పోటీ పెరిగిన కొద్దీ రకుల్ తన గ్లామర్ డోస్‌ను పెంచింది. ఇప్పుడు ప్రతి ఈవెంట్‌లోనూ, సోషల్ మీడియాలోనూ, ఫ్యాషన్ ఫోటోషూట్లలోనూ ఆమె అందాల ఆరబోతే ఫ్యాన్స్‌కు ఫీస్ట్ అయింది.పెళ్లి తర్వాత చాలా మంది హీరోయిన్‌లు వెనక్కి తగ్గుతారని అనుకునే సమయంలో.. రకుల్ మాత్రం గ్లామర్ షోలో రెచ్చిపోతుంది. భగ్నాని కుటుంబం కోడలైన తర్వాత ఆమె లుక్స్ మరింత హాట్‌గా మారాయి. స్టైలింగ్, డ్రెస్ సెన్స్, బోల్డ్ ఫొటోషూట్స్.. ఇవన్నీ ఆమె కొత్త ఐడెంటిటీగా మారాయి. గ్లామర్‌నే ప్రధాన ఆయుధంగా వాడుకుంటూ నేను ఇక్కడే ఉన్నా అని ఇండస్ట్రీకి చెప్పాలనే ప్రయత్నం స్పష్టంగా కనిపిస్తోంది. గ్లామర్ షోతో ఆకర్షించడం ఒక వైపు అయితే.. పెద్ద హిట్స్ ఇవ్వడం మరోవైపు ఈమెకు సవాల్‌గా మారింది. హిందీలో రీసెంట్‌గా ఆమె చేసిన రన్‌వే 34, థ్యాంక్ గాడ్, డాక్టర్ జి లాంటి సినిమాలు సరైన రిజల్ట్ ఇవ్వలేదు. ప్రేక్షకులు ఆమె అందాన్ని ఎంజాయ్ చేసినా, కథల బలహీనత ఆ సినిమాలను రక్షించలేదు. టాలీవుడ్‌లో కూడా గత కొన్నేళ్లుగా ఆమెకు పెద్ద అవకాశాలు రాలేదు.కొత్త హీరోయిన్లు కంటెంట్, డ్యాన్స్, పర్ఫార్మెన్స్‌తో ముందుకు దూసుకెళ్తున్నారు. ఈ పోటీ మధ్య రకుల్ తన స్పాట్‌ను తిరిగి సంపాదించుకోవాలంటే.. కేవలం గ్లామర్ కాదు, బలమైన పాత్రల ఎంపికే కీలకం అవుతోంది. రకుల్ ప్రీత్ సింగ్‌కి ఉన్న మరో బలం ఆమె ఫిట్‌నెస్. సోషల్ మీడియాలో జిమ్ వీడియోలు, యోగా ఫొటోలు, హెల్తీ లైఫ్‌స్టైల్ టిప్స్ ఇవన్నీ ఆమెను ఫిట్‌నెస్ ఐకాన్‌గా నిలబెట్టాయి. అలాగే ఫ్యాషన్ బ్రాండ్స్, బ్యూటీ ఎండార్స్‌మెంట్స్ విషయంలో ఆమెకు డిమాండ్ తగ్గలేదు. అంటే ఆమె మార్కెట్ ఇంకా మాయం కాలేదు. ఇప్పుడు రకుల్ చేతిలో కొన్ని ఆసక్తికరమైన ప్రాజెక్ట్స్ ఉన్నాయని తెలుస్తుంది. వాటిలో ఒకటి సస్పెన్స్ డ్రామా, మరొకటి ఫీమేల్ సెంట్రిక్ మూవీ. సరైన స్క్రిప్ట్‌లు, న్యూ ఏజ్ డైరెక్టర్లతో కలిస్తే రకుల్ మళ్లీ తన గ్లామర్, టాలెంట్ మిక్స్‌తో స్క్రీన్‌ను డామినేట్ చేసే సత్తా ఉంది.. కానీ అలా జరగాలంటే సరైన సినిమా పడాలి. అది జరుగుతుందా లేదా అనేది కాలమే నిర్ణయిస్తుంది.

# బిగ్ బాస్ హౌజ్‌లో ఉద్రిక్త వాతావరణం



ప్రస్తుతం ‘బిగ్ బాస్’ కార్యక్రమం తెలుగు, తమిళ్, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విజయవంతంగా సాగుతోంది. తెలుగులో మాదిరిగానే తమిళ్ బిగ్ బాస్ సీజన్ 9 కూడా రసవత్తరంగా కొనసాగుతోంది. ఇప్పటికే నెలరోజులు పూర్తి చేసుకున్న ఈ రియాలిటీ షోలో ప్రస్తుతం మొత్తం 20 మంది కంటెస్టెంట్లు ఉన్నారు. వీరిలో 15 మంది మొదటి నుంచే ఉన్నప్పటికీ, ఇటీవల వైల్డ్ కార్డ్ ఎంట్రీ ద్వారా మరో నలుగురు హౌస్‌లోకి అడుగు పెట్టారు. ప్రస్తుతం తమిళ్ బిగ్ బాస్ 9 ఐదో వారంలోకి ప్రవేశించింది. ఈ వారం నామినేషన్స్ హోరాహోరీగా జరిగాయి. వినోద్, వియానా, శబరి, విక్రమ్, పార్వతి, కమ్రుదిన్, ప్రవీణ్, కెమి, తుషార్, దివాకర్, రమ్య జో తదితరంగా మొత్తం 12 మంది నామినేట్ అయ్యారు.అయితే ఈ వారం హౌస్‌లో షాకింగ్ ఇన్సిడెంట్ చోటు చేసుకుంది. ఒకరిపై ఒకరు అరుస్తూ, తోసుకుంటూ కనిపించిన ఈ దృశ్యాలు ప్రోమోలో స్పష్టంగా కనిపించాయి. ఇతర కంటెస్టెంట్లు వారిని ఆపడానికి ప్రయత్నించినప్పటికీ, పరిస్థితి అదుపులోకి రాలేదు. ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# చికిరి అంటే అర్థం ఇదే వీడియోతో క్లారిటీ ఇచ్చిన పెద్ది టీమ్




ప్రస్తుతం మెగా ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా పెద్ది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా డైరెక్టర్ బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న ఈ మూవీ పై భారీ అంచనాలు నెలకొన్నాయి. కొన్ని నెలలుగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమాలో చరణ్ జోడిగా బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుంది. ఇప్పటికే విడుదలైన రామ్ చరణ్ గ్లింప్స్ ఆకట్టుకుంది. అలాగే ఇటీవల జాన్వీ కపూర్ రోల్ పోస్టర్ సైతం రిలీజ్ చేశారు మేకర్స్. ఇక ఇప్పుడు ఈ సినిమా నుంచి ఫస్ట్ లిరికల్ సాంగ్ విడుదల చేయనున్నట్లు తెలిపారు. తాజాగా ఈరోజు (నవంబర్ 5న) ఈ సినిమా నుంచి చికిరి సాంగ్ గ్లింప్స్ రిలీజ్ చేశారు. తాజాగా విడుదలైన ఈ పాటలో రామ్ చరణ్ హుక్ స్టెప్ అందరిని ఆకట్టుకుంటుంది.చికిరి పాటను నవంబర్ 7న ప్రకటించిన సంగతి తెలిసిందే. అప్పుడే పాట సిచ్యువేషన్ వివరిస్తాడు. పెద్దిలో హీరోయిన్ ను మొదటిసారి చూడగానే ఒక రకమైన ఫీలింగ్ కు గురవుతాడు హీరో. అప్పుడు ఫ్రెండ్ తో కాటుక అక్కర్లేని కళ్లు.. ముక్కు పుడక అక్కర్లేని ముక్కు..అలంకరణ అక్కర్లేని అరుదైన చికిరా అని అంటాడని బుచ్చిబాబు చెప్తాడు.చికిరి అంటే ఏంటీ ? అని రెహమాన్ అడిగితే.. వాళ్ల ఊర్లో అందమైన అమ్మాయిలను అలా ముద్దుగా పిలుస్తారని.. బుచ్చిబాబు చెప్పడంతో అయితే చికిరితోనే సాంగ్ చేద్దామంటారు రెహమాన్. ఆ వెంటనే బీడీ కాలుస్తూ రామ్ చరణ్ వేసే హుక్ స్టెప్ వస్తుంది. దీంతో ఇప్పుడు చికిరి పాట కోసం ఫ్యాన్స్ ఆత్రుతగా వెయిట్ చేస్తున్నారు. ఈ పాటలో రామ్ చరణ్ వేసే హుక్ స్టెప్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవడం ఖాయంగా కనిపిస్తుంది. ఈ సినిమాను వచ్చే ఏడాది మార్చి 27న రిలీజ్ చేయనున్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794